


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 19 జూలై 2025 పేజీలు 11


# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ట్రంక్ లైన్ పనులను ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఏటా వర్షాకాలంలో వనస్థలిపురం మరియు హస్తినపు రం డివిజన్లనందు పలు కాలనీలు ముంపునకు గురయ్యేవి అని తెలిపారు .ప్రస్తుత ట్రంక్ లైన్ నిర్మాణం వల్ల ఎన్నో ఏండ్ల సమస్య పరిష్కారం అవుతుంది అని తెలిపారు. గతంలో ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం దాదాపు 2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అట్టి నిధులు సరిపోకపోవడంతో మళ్ళీ అదనపు నిధుల కోసం జీ.హెచ్. ఎం.సీ.కమిషనర్ మరియు పలువురు అధికా రులచే పలుసార్లు చర్చలు జరిపి మళ్ళీ మరికొన్ని నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

మిగతా 2లో

# ఇంటికో ఇంకుడు గుంత

- భూగర్భ జలాల పెంపునకు జలమండలి యాక్షన్ ప్లాన్
- ముఖ్యమంత్రి ఆదేశంతో.. 90 రోజుల ప్రత్యేక కార్యక్రమం
- 16 వేల ఇంకుడు గుంతల నిర్మాణానికి సిద్ధం కావాలి
- అధికారులు, ఎన్జీఓలతో జలమండలి ఎండీ జూమ్ మీటింగ్




హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఇంకుడు గుంతల ప్రాధాన్యం, వాటి నిర్మాణ ఆవశ్యకత ప్రజలకు తెలపడానికి.. జలమండలి 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందిస్తోంది. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో ఓఆర్ ఆర్ వరకు భూగర్భ జలాలను పెంచే లక్ష్యంగా.. ఇంటికో ఇంకుడు గుంత కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్ కలిసి జలమండలి అధికారులు, ఎన్జీఓలతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. ఓఆర్ ఆర్ పరిధిలో భూగర్భ జలాలను పెంచే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో జలమండలి 90 రోజుల యాక్షన్ ప్లాన్ ను రూపొందించిందని, ఈ యాక్షన్ ప్లాన్ లో భాగంగా రానున్న 90 రోజుల్లో 16 వేల ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. అలాగే, జలమండలి అధికారులు, ఎన్జీఓలు క్షేత్రస్థాయిలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టే అనువైన ప్రాంతాలను వారంలోగా గుర్తించాలని ఆదేశించారు.

మిగతా 2లో

# గురుకుల విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం సహించం

## మంత్రి పొన్నం ప్రభాకర్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న వరుస సంఘటనలపై బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గురువారం నిర్వహించిన జూమ్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, “ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు విద్యార్థులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకురావాలి. పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడంలో ఎలాంటి రాజీ ఉండకూడదు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు,” అని హెచ్చరించారు. ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచిందని, మెనూ ప్రకారం పౌష్టికాహారం విద్యార్థులకు అందించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి స్కూల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసి, పిల్లలకు వడ్డించేముందు ఆహారాన్ని రుచి చూడాలని సూచించారు. స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడం తప్పనిసరని చెప్పారు. రాత్రి డ్యూటీ చేసే ఉపాధ్యాయులు విద్యార్థులకు అందుబాటులో ఉండాలని, ఏ విద్యార్థి అనారోగ్యం బారిన పడితే ఇచ్చే మందులు ఎంఎన్ఎం పరిశీలనకు తరలించి, అవసరమైతేనే ఇవ్వాలని మంత్రి తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని హాస్టళ్లలో దోమల నివారణకు నెట్‌లు ఏర్పాటు చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థుల ఫలితాల కోసం ఇప్పటినుంచే ఉపాధ్యాయులు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని మంత్రి సూచించారు. ప్రైవేట్ భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలల నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్, ఎంజేపీ గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు, జాయింట్ సెక్రటరీ తిరుపతి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఆర్సీఓలు, గురుకులాల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# శ్రీదేవి థియేటర్ అమీన్‌పూర్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ విభాగ పరిధిలో శ్రీదేవి థియేటర్ రోడ్డునుంచి అమీన్‌పూర్ వరకు రెండు కిలోమీటర్ల ఏడువందల మీటర్ల పొడవుతో నాలుగు లైన్ ప్రధాన రహదారి విస్తరణ, రెండు లైన్ సేవా రహదారి విస్తరణ పనులను పీ.ఏ.సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో పాటు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ పనులకు నలభై ఐదు కోట్ల రూపాయల వ్యయం ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి అవుతుందని, ఇప్పటికే పదహారు వందల ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. త్వరితగతిన రహదారి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ట్రాఫిక్ సమస్యలు తీరుతాయని,

మిగతా 2లో





సూర్య
www.suryaa.com

శనివారం
19 జూలై 2025

# అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ స్థలాలను కాపాడండి

● ప్రభుత్వ భూముల్లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వండి ● రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన సిపిఐ (యం)



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃరంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండల పరిధిలోని సాహెబ్‌నగర్ కలాన్ రెవిన్యూ పరిధిలోని 71, 162 సర్వే నెబర్లలో 25 ఎకరాల భూమి, ఆమనగల్లు సర్వే నెంబర్ 191, 40, బాగ్ హయత్‌నగర్ లో 207 సర్వేనెంబర్‌లో 5 ఎకరాలు, బాగ్ హయత్‌నగర్ - కుంట్లూర్ మధ్యన 307 పక్కన 13 ఎకరాల భూమిని 308 లేని సర్వేనెంబర్ ను సృష్టించి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఇట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని సిపిఐ యం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు సిపియం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యం. చంద్రమోహన్, జిల్లా కమిటి సభ్యులు కీసరి నర్సిరెడ్డి, హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ ప్రతినిధి బృందం శుక్రవారం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఇట్టి ప్రభుత్వ భూమిని కాపాడి పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆలేటి ఎల్లయ్య, వెంకన్న, గణేష్‌గౌడ్, తిరుమల సంధ్య, మల్లేష్, మల్లెపాక వీరయ్య తదితరులు ఉన్నారు.

# శ్రీదేవి థియేటర్ అమీన్‌పూర్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ

**మొదటి పేజి తరువాయి :** సమయం, వాహనాల ఇంధనం ఆదా అవుతాయని అన్నారు.అమీన్‌పూర్ సరస్సు, దాని పక్షులు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయని, ఈ ప్రాంత అభివృద్ధితో పరిశీలకులు, పరిశోధకులు మరింత రాబోతారని చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుకు సులభంగా చేరేలా ఈ రహదారి మార్గం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.చివరిగా, ప్రధాన రహదారులు, సేవా రహదారులు, ప్రత్యామ్నాయ రహదారులు, పైవంతెనలు, అండర్ బ్రిడ్జిలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ రహిత సమాజాన్ని సృష్టించేందుకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి చర్యలు 50 సంవత్సరాల చరిత్రలోనే గొప్పవి అని గాంధీ పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఇంజనీరింగ్ శాఖ ప్రాజెక్టు అధికారి హరీష్ బాబు, సహాయ ఇంజినీర్లు శివకృష్ణ యాదవ్, సౌమ్య, పట్టణ ప్రణాళిక శాఖ ఏసీపీ నాగిరెడ్డి, టీ.పి.ఎస్ రోహన్,



నాయకులు సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, కాలనీల అసోసియేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతర్‌రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్‌లను అరెస్టు చేసిన ఈగల్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః ఈలైట్ యాక్షన్ గ్రూప్ ఫర్ డ్రగ్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈగల్)అధికార,సిబ్బందికల్సి నిర్వహించిన దాడుల్లో ముగ్గురు అంతర్ రాష్ట్ర ఘరానా డ్రగ్స్ సరఫరాదారులను శుక్రవారం అరెస్టు చేసి,వారివద్దనుంచి 3.25 కిలోల డ్రగ్స్,ఆఫీమ్,కార్లు,నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసి,రిమాండ్‌కు తరలించారు. రాజస్థాన్ జాలూర్ జిల్లాకు చెందిన సావ్‌లారామ్ బిష్ణోయ్ (43),హపూరామ్ బిష్ణోయ్ (38),లాలారామ్ బిష్ణోయ్ (41)లుకల్సి రహస్యంగా డ్రగ్స్‌ను అమ్ముతున్నట్లు ఈగల్‌కు తగిన సమాచారం లభించడంతో, ఎంతో చాకచక్యంగా ఈగల్ అధికార,సిబ్బంది దాడులు నిర్వహించి, ముగ్గురు అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్టు చేసినట్లు ఈగల్ అధికారులు తెలిపారు.

## పురానీ హవేలీలోని నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః బోనాల పండుగను పురస్కరించుకుని శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ పాతబస్తీ పురానీహవేలీలోని నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏగ్జిక్యూటీవ్ కోర్టులో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సౌత్,సౌత్ ఈస్ట్,సౌత్ వెస్ట్ జోన్ల అన్ని డివిజన్ల ఏ.సి.పి.,లు,ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రాధానంగా హత్యలు,హత్యాయత్నాలు,రౌడీషీటర్ల గ్యాంగ్‌లు,రౌడీషీటర్ల కార్యకలాపాలకు సంబంధించిన వారి కార్యకలాపాలు,కేసుల వివరాల గురించి, ప్రత్యేకంగా చర్చించారు. ఈ సమావేశంలో ఎస్.బి. డి.సి.పి. కె.అపూర్వరావు,డి.సి.పి. స్నేహా మెహ్రా,ఎస్.చైతన్యకుమార్,జి.చంద్రమోహన్‌లతోపాటు పలువురు ఏ.సి.పి.లు,ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు..




# సైబర్ క్రైమ్‌పై అవగాహన



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్, ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో “సైబర్ క్రైమ్” పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఇందిర మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ డిపార్ట్మెంట్ ఇన్స్పెక్టర్ బి .సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం ఏ విధంగా వివిధ రకాల యాప్ లు,లింక్ లతో సైబర్ మోసాలు, డిజిటల్ మోసాలు జరుగుతున్నాయో వివరించి వాటి బారిన పడకుండా ఉండాలని, వాటి బారిన పడినటువంటి వాళ్ళు 1930 సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వడం ద్వారా రక్షణ పొందవచ్చన్నారు. ఇటీవల కాలంలో జరిగినటువంటి కొన్ని సైబర్ మోసాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి.నరసింహ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఇ .యాదగిరి రెడ్డి, డా. ఎస్ శారదా దేవి, ఎన్సిసి ఆఫీసర్ ఏ.యాదయ్య అధ్యాపకులు డా.సుబ్రమణ్యం, డా. అవేస్ మొహిద్దిన్, డా. పి. రమాదేవి, డా.డి.శ్రీపతి నాయుడు, డా.వి. నాగరాజు, డి.రమాదేవి, మల్లేష్,నరసింహ, డా.ఎన్.వెంకటేశ్వర్లు,బాల, షేక్ మహబూబ్, ఫిజికల్ డైరెక్టర్ డా.అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**మొదటి పేజి తరువాయి :**ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయితే మీద ఉన్న క్రిస్టియన్ కాలనీ,రాజీరెడ్డి కాలనీ,హస్తినపురం ఈస్ట్,న్యూ వెంకటరమణ కాలనీ,శ్రీ వెంకటరమణ కాలనీ,అనురాధ కాలనీ,ఓంకార్ నగర్ మరియు పలు చుట్టుపక్కల కాలనీవాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుంది అని తెలిపారు.అలాగే నియోజకవర్గ పరిధిలో పలు ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని సుధీర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో హస్తినపురం డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి,ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారస పార్టీ యువజన అధ్యక్షులు రవిముదిరాజ్,యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ధర్మకర్త ఛాతిరి మధుసాగర్ లు పాల్గొన్నారు.

# ఇంటికో ఇంకుడు గుంత

**మొదటి పేజి తరువాయి :**అలాగే, అపార్టుమెంట్ లు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీ వాసులకు ఇంకుడు గుంతల ప్రాధాన్యతను తెలిపేలాగా కార్యక్రమాలను రూపొందించాలని అధికారులను సూచించారు. వీటితోపాటు నిరుపయోగంగా ఉన్న బోర్ వెల్ లను గుర్తించి ఇంజక్షన్ బోర్ వెల్ గా మార్చడానికి ప్రతిపాదనలను రూపొందిచాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల వేసవి సమయాల్లో భూగర్భ జలాల స్థాయి తగ్గిపోవడంతో.. తాగునీటితోపాటు గృహ అవసరాలకు సైతం అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే పరిస్థితి తలెత్తింది. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశంతో హైదరాబాద్ జిల్లా ఇన్చార్జ్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్ మార్గదర్శకంలో జలమండలి ఇంటికో ఇంకుడు గుంత అనే నినాదంతో ముందస్తు ప్రణాళికతో ప్రత్యేక కార్యచరణకు దిగింది.ఈ సందర్భంగా ఈడీ మాట్లాడుతూ.. ఇంకుడు గుంతల కోసం గుర్తించిన ప్రాంతాలను నిర్మాణం ముందు, నిర్మాణం తరువాత తీసిన ఫోటోలను అప్లోడ్ చేసి, జియో ట్యాగ్ చేసే వీలుగా ప్రత్యేక మొబైల్ యాప్ ను రూపొందించాలని ఐటీ వింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే, ఎప్పటికప్పుడు కార్యక్రమం పురోగతిని తెలుసుకునే విధంగా ప్రత్యేకమైన డ్యాష్ బోర్డును రూపకల్పన చేస్తున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఈఎన్ సీ డైరెక్టర్ ఆపరేషన్-2 వీఎల్ ప్రవీణ్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, డైరెక్టర్ ఆపరేషన్-1 అమరేందర్ రెడ్డి, సీజీఎంలు, ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జాల సత్యనారాయణ, ఎన్జీఓల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పండుగకు ఆహ్వానం

హయత్ నగర్, మేజర్ న్యూస్: బోనాల పండుగను పురస్కరించుకుని జడ్జస్ కాలనీ ఫేస్-1లోని హెచ్ యూ డీ - హెచ్ ఏ సి కమిటీ సభ్యులు కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డిని శుక్రవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వానం పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ యూ డీ - హెచ్ ఏ సి కమిటీ అధ్యక్షుడు గవ్వ వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, భిక్షపతి సాగర్,చింతల యాదయ్య, బి శ్రీశైలం యాదవ్, సుకుమార్, మాధవ రెడ్డి , బిక్షపతి గౌడ్, జి.గోవిందా రెడ్డి, రాపోలు దశరథ, సతీష్ , శివ ముఖడే, సి.రమేష్ యాదగిరి పాల్గొన్నారు.

## అనుటెక్స్ షాపింగ్ మాల్‌ను ప్రారంభించిన ప్రముఖ నటి నిధి అగర్వాల్



కొంపల్లి మేజర్ న్యూస్ : సికింద్రాబాద్ ఓల్డ్ ఆల్వాల్ లో ప్రముఖ నటి నిధి అగర్వాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని అనుటెక్స్ వారి 7వ భారీ షాపింగ్ మాల్ ను శుక్రవారం ప్రారంభించారు. 50 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రను కలిగిన అనుటెక్స్, సంప్రదాయాన్ని ప్రాతినిధ్యం వహిస్తూ, ఆధునికతను ఆలింగనం చేస్తూ, తన 7వ శ్రేష్ఠమైన మాల్ ను ప్రజల ముందుకు తీసుకువస్తోంది. అనుటెక్స్ బ్రాండ్ విషనరీ మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణ రావు నేతృత్వంలో, 800 మంది ఉద్యోగులతో కూడిన బలమైన బృందంతో, స్వంత తయారీ యూనిట్లు నిర్వహిస్తూ, నాణ్యత, ధరల్లో సామర్థ్యం, ఫ్యాషన్ ముందుచూపుతో అనుటెక్స్ విస్తరిస్తోంది. రూ.999 కంటే తక్కువ ధరకే డైలీ వేర్, తయారీదారుల ధరలకే ఎథ్నిక్ కలెక్షన్లు, అన్ని బ్రాండ్స్ మీద ఫ్లాట్ 50శాతం తగ్గింపు వంటి ప్రత్యేకతలు ఈ స్టోర్ లో లభిస్తాయి.

# హైటెక్స్‌లో ప్రారంభమైన దీప్ మేళా

● ముఖ్యఅతిథిగా హాజరైన నందిని మల్లు ● మూడు రోజుల పాటు కొనసాగనున్న మేళా



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైటెక్స్ ఎగ్జిబిషన్ అట్టహాసంగా దీప్ మేళా ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా హాజరైన అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ నందిని మల్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీప్ శిఖా మహిళా క్లబ్ ఆధ్వర్యం లో ఈ మూడు రోజుల మేళా జూలై 18 (శుక్రవారం) నుండి 20(ఆదివారం) వరకు హిట్ఎక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్,హాల్ నం. 3, జరుగుతుంది. దీప్‌శిఖా మహిళా క్లబ్ హైదరాబాద్ కు కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ మహిళా సేవా సంస్థ. 61 ఏళ్ల గా ఈ క్లబ్ సామాజిక సేవలో నిరంతరంగా నిమగ్నమై ఉంది. మహిళల అభివృద్ధి, బాలబాలికలకు నాణ్యమైన విద్య అందించడమే క్లబ్ లక్ష్యం. 1987 నుండి క్లబ్ వారు కన్యా గురుకుల హై స్కూల్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సుమారు 1700 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నారు. క్లబ్ కొత్త అధ్యక్షురాలు ప్రియాంక బహేటీ నాయకత్వంలో దీప్ మేళా కోసం సభ్యులు కార్యాచరణలో నిమగ్నమయ్యారు. గత మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న వార్షికంగా మూడురోజుల ఫండ్‌రైజింగ్ ఎగ్జిబిషన్గా ఇది ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ మేళా ద్వారా సమాజ సేవా కార్యక్రమాలకు నిధులు సమీకరించి, స్థానిక వ్యాపారులను ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశం. ఈ ఏడాది దేశం నలుమూలల నుంచి 230కి పైగా స్టాళ్లలు ఈ మేళాలో పాల్గొంటున్నాయి. ఈ షాపింగ్ ఉత్సవంలో ఎలైట్ జువెలరీ, డిజైనర్ వేర్, హ్యాండీక్రాఫ్ట్‌లు, లైఫ్‌స్టైల్ ఉత్పత్తులు, గిఫ్ట్ ప్లాటర్లు, పోషకాహార ఉత్పత్తులు, హోం డెకో, స్కిన్‌కేర్ ఉత్పత్తులు, ప్రత్యేక రాఖీలు వంటివి ప్రధాన ఆకర్షణలు. అలాగే వివిధ రాష్ట్రాలకు చెందిన రుచికరమైన భోజనం స్టాళ్లు కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడ్డాయి. దీప్‌శిఖా మహిళా క్లబ్ కమిటీ 2025 %– 2026:%అధ్యక్షురాలు: ప్రియాంక బహేటీ మాజీ అధ్యక్షురాలు (ఐపిపి): రాధికా మలాని ఉపాధ్యక్షురాలు: సంగీతా జైన్, కార్యదర్శి: భావనా సంగీ, కోశాధికారి, మినాక్షి భురారియా,సహాయ కార్యదర్శి శివాని తిబ్రేవాల్, సభ్యురాలు ఇందిరా డోచానియా, సలహాదారు ఉషా సంగీ,ఈ దీప్ మేళా 2025 – షాపింగ్ ప్రియులందరికీ ఒక అద్భుతమైన అవకాశంగా నిలవనుంది.

# నియోపోలీస్ కోకాపేట్ వద్ద( వి) జంక్షన్ అభివృద్ధి

## మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ కు, సత్వా గ్రూప్‌కి చెందిన ఎడెన్ బిల్డ్‌కాన్ లిమిటెడ్ నుండి ఒక ప్రతిపాదన అందింది. దీనిలో భాగంగా నియోపోలిస్ ఎస్ఈజెడ్ మెయిన్ వద్ద రోటరీ , నియోపోలిస్, మొకిలా రోడ్డులోని రెండు త్రికోణ కూడలులను నిర్మాణం చేపట్టడం అందంగా తీర్చిదిద్దటం మరియు నిర్వహణ చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (%జూ=%) చట్టంలోని భాగంగా చేపడుతున్నారు. ఈ కూడలులు మొదటగా హెచ్ఎండిఏ ద్వారా సిఆర్ఎస్ మిషనరీ నిర్మాణాలతో అభివృద్ధి చేయబడి, అర్బన్ ఫారెస్ట్రీ విభాగం ద్వారా హరితీకరించబడ్డాయి. ఇప్పుడు వీటిని సత్వా గ్రూప్ మరింత అభివృద్ధి చేయనుంది. ఈ అందమైన అభివృద్ధిలో స్థానిక వారసత్వాన్ని ప్రతిబింబించే సాంస్కృతిక శిల్పాలు సౌందర్యత్మక అంశాలు ఉంటాయి, ఇవి నగరంలోని దృశ్య పరిపుష్టికి సాంస్కృతిక విలువలకు తోడ్పడతాయి. ఈ కార్యక్రమం ప్రకారం సత్వ గ్రూప్ ఈ కూడలుల అభివృద్ధి మరియు నిర్వహణను 5 సంవత్సరాల పాటు పూర్తిగా సిఎస్ఆర్ కింద చేపడుతుంది ,కాబట్టి ఈ నిర్వహణపై హెచ్ఎండిఏ కు ఎలాంటి ఆర్థిక భారం ఉండదు. ఇది ప్రజా ప్రైవేటు భాగస్వామ్యానికి ఆదర్శంగా నిలుస్తుంది. నియోపోలిస్ ప్రాముఖ్యతను చెప్పాలంటే ఈ ప్రాంతం అంతా రియల్ ఎస్టేట్ కార్యకలాపాల కేంద్రంగా మారింది కాబట్టి అందులో అనేక పేరుగాంచిన డెవలపర్లు అత్యాధునిక వాణిజ్య హైరైజ్ భవనాలు వాణిజ్య సంస్థలను నిర్మిస్తున్నారు.



కాబట్టి వేగంగా అభివృద్ధి చెందుతున్న కీలకమైన కూడలుల అభివృద్ధి చెందడం ద్వారా నివాసితులు వ్యాపారులు సందర్శకులకు మెరుగైన నగర అనుభవం లభిస్తుంది . ఈ ప్రయత్నం హెచ్ఎండిఏ కలలు కంటున్న శుభ్రమైన పచ్చదనం మరియు నగర అభివృద్ధిలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యం చూపిస్తున్న సానుకూల పాత్రకు ఇది నిదర్శనం .

## సమాజ సేవకుడు ఉమాశంకర్‌రెడ్డికి అపూర్వ గౌరవం!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ,అడిషనల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీగా 2025–2026గాను ఎంపికయ్యారు లయన్ పి. ఉమాశంకర్ రెడ్డి (సమాజసేవకుడు) గత10సంవత్సరాలుగా పేదలకు ఉచితంగా అన్నదానం,విద్యార్థుల కుపుస్తకాలు, ఫీజులు కడ్తూ సమాజసేవలో ముందున్నారు ఉమాశంకర్‌రెడ్డి(అమీర్‌పేట) .డా.జి.మహేంద్రకు మార్‌రెడ్డి (పీయంజేయఫ్) అడిషనల్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీగా ఉమాశంకర్‌రెడ్డి ని ఎంపిక చేసారు. ఆదిరెడ్డి, చంద్రశేఖర్, నాగార్జున,, కోటేశ్వరరావు, సూర్యనారాయణ,నైనాదేవి–ఈమేరకు ఉమాశంకర్‌రెడ్డిని అభినందించారు.

## భారతీయ సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాలి






రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : భారతీయ సాంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీఆర్డీఎల్ డైరెక్టర్ జనరల్ డా.మను కోరుల్లా అన్నారు. కళాకృతి నృత్యాలయ ఆధ్వర్యంలో యాదాద్రి నేషనల్ డాన్స్ ఫెస్టివల్ రెండవ రోజు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా.మను కోరుల్లా పాల్గొని సి డబ్ల్యూ అండ్ ఈ డైరెక్టర్ డా. బిశ్వజిత్ చౌబే, కళాకృతి నృత్యాలయ ఫౌండర్ డైరెక్టర్ ఎం. భారతితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కళాకృతి నృత్యాలయ సంస్థ విలక్షణమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ.. భారతీయ సంస్కృతితో పాటు కళాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు . కళాకృతి నృత్యాలయ సంస్థకు తమ సహాయ, సహకారాలు ఉంటాయన్నారు. యాదాద్రి డాన్స్ ఫెస్టివల్ కాంపిటీషన్స్ లో కళాకారులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డాక్టర్ రైమోల్, డాక్టర్ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కళాకృష్ణ, ఉమామహేశ్వరి దంపతులకు యాదాద్రి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును ప్రముఖ నర్తకిమణి అనుపమ మోహన్, భరతనాట్య గురువు అనిత గుహ ( చెన్నై), డాన్సర్ దుర్గా ప్రసాద్ కు యాదాద్రి ఎక్సలెన్స్ అవార్డుతో పాటు రాకేష్ సాయి బాబు ( మయూర్ భంజ్ చౌ డాన్సర్) యాదాద్రి యువ పురస్కారాలను ప్రదానం చేశారు.

# ఘనంగా..పైనీరు ముత్యాలమ్మ దేవాలయ.. ఘటాల ఊరేగింపు



చార్మినార్, మేజర్ న్యూస్: దూద్ బౌలి పైనీరు ముత్యాలమ్మ దేవాలయంలో గురువారం సాయంత్రం ఘటాల ఊరేగింపు ఘనంగా ప్రారంభమైంది. ఆలయ అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్తా, ప్రధాన కార్యదర్శి నరసింహ రావు, వెంకటాచలం ముదిరాజ్ ఆధ్వర్యంలో బహదూర్ మల్లన్న స్వామి దేవాలయం వద్ద నుండి ప్రారంభమై కామాటిపు రా, మహారాజ్ మీదుగా దేవాలయానికి చేరుకుంది అనంతరం అక్కడ ఘట ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు కళాకారులచే నిర్వహించబడిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆలయ భాస్కర రాజ్ కామాటుపురా ఇన్స్పెక్టర్ రామకృష్ణ తోపాటు దేవాలయ కమిటీ సభ్యులు కట్ట అనిల్ కుమార్ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు

## మనీష్ కుమార్ భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన 20న



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 18 : ప్రముఖ నృత్య కళాకారుడు మనీష్ కుమార్ భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన 20వ తేదీ రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్నట్లు ఆయన స్కూల్ ఆఫ్ మూమెంట్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ భాష సంస్కృతి శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. మనిష్ కుమార్ తెలుగు సినిమా 'ఓం భీమ్ బుష్' లో 'సంపంగి' పాత్రను సున్నితంగా పోషించి అనేక మంది హృదయాలను దోచుకున్నారని తెలిపారు.


**తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ, DTCP బిల్డింగ్, గ్రౌండ్ ఫ్లోర్, 640, AC గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్ సి.సి. నం.141/2024/TG RERA**

**మధ్య: సుమన్.కల్వల** ..ఫిర్యాదుదారు
**మరియు**
**జయత్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ ఇండియా ప్రై.లి. లిమిటెడ్, శ్రీనివాస్ కాకర్ల (MD)** ..ప్రతివాది

ఇదివరకు, ఈ కేసును **25.06.2025న** విచారణకు పిలిచినప్పుడు ప్రతివాది తరపున ఎటువంటి ప్రతినిధి హాజరు కాలేదు.కావున, గౌరవనీయ అథారిటీ ఉత్తర్వు మేరకు,ప్రతివాదికి పబ్లిక్/కొత్త నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. కాబట్టి గమనించగలరు, ఈ కేసు **23.07.2025న** ఉదయం **11:00 గంటలకు** మీ హాజరు మరియు విచారణ కోసం పోస్ట్ చేయబడింది.ఆ రోజున మీరు వ్యక్తిగతంగా లేదా మీ అధికారిక ప్రతినిధి ద్వారా సంబంధిత డాక్యుమెంట్లతో సహా హాజరుకావలెను.ఈ ఫిర్యాదు TG RERA అథారిటీ ముందు విచారణకు ఉంది.మీరు హాజరు కాకపోతే, ఈ అథారిటీ అందుబాటులో ఉన్న ఆధారాల ప్రకారం ఒక వైపు నిర్ణయం (ఎక్స్‌పార్టీ ఆర్డర్) ఇస్తుంది.

ఈ ఉత్తర్వుకు తేదీ: **25 జూన్ 2025** రోజున గౌరవనీయ అథారిటీ ఆమోదం లభించింది. Sd/-

Date:19-07-2025
Place: Hyderabad

Dy కలెక్టర్ & అదనపు. రిజిస్ట్రార్
TG RERA హైదరాబాద్.

IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM VI ADDITIONAL JUDICIAL FIRST CLASS MAGISTRATE RANGA REDDY DISTRICT
AT: L.B.NAGAR
O.S.No. 526 OF 2025

BETWEEN:
1) K.Nagalakshmi 2) K.Krishna Prakash 3) G.Saritha Priya ... Plaintiffs
AND
The Tahsildar, Saroornagar Mandal Ranga Reddy District & All concerned .. Defendants
To
All concerned .. Defendant No.2

Whereas the above named Plaintiffs filed the above suit against you for declaration has legal heirs of Late K.Sai Bhaskar Rao in respect of all that the part and parcel of all that Plot No.1834 in Survey No.609, admeasuring 300 Sq.yds., or 250.8 Sq. mtrs., Situated at Nadergul Village, Balapur Mandal earlier Hayathnagar Mandal, Ranga Reddy District.The same is stand posted on 07-08-2025 for your appearance at 10-30 A.M before this Hon'ble Court, either in person or through an advocate duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// BY ORDER OF THE COURT//
M/s.K.SRINIVASA REDDY
M.DEEPIKA REDDY, Advocates
Flat No.401, Tulip Siri, 16-2-751/55/21,GA-2, SBH Colonies,
Gaddiannaram Hyderabad-500060
Counsel for the Plaintiffs

# పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ సర్పంచుల ధర్నా!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద గల ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాలలో అభివృద్ధిపనులు 'సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు ఇవ్వండి ముఖ్యమంత్రిగారు మా సర్పంచ్‌లపైన కక్ష సాధింపు వద్దు","ముఖ్యమంత్రిగారు మా బిల్లులు చెల్లించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి..ముఖ్యమంత్రిగారు"- అని సర్పంచ్‌లు ప్లకార్డులతో నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.పలు అభివృద్ధిపనులకు తాము స్వంతగా ఖర్చుపెట్టిన పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలని కోరుతూ ఈ ధర్నా నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా మాజీ సర్పంచ్‌లు పెండింగ్ బిల్లులు రాకపోవడంతో అప్పుల వారి వేధింపులు భరించలే మాజీ సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ధర్నాలో పాల్గొన్న జేఏసీ నేతలు ఆవేదన వ్యక్తం చేసారు. ఎస్‌ఎఫ్‌సీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కోరారు. జీపీ రికార్డు అయి ఏఇ,డీఇ లతో చెక్‌మెజర్ అయినవి మంజూరు చేయాలని కోరారు.ఎంఎన్‌ఆర్‌ఇజీఎస్ నిధులతో చేసిన పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మన ఊరు -మన బడి ద్వారాపెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు. గ్రామ పంచాయితీ జనరల్ ఫండ్ పెండింగ్ నిధులు విడుదల చేయాలని కోరారు. గ్రామపంచాయితీలో చెక్‌ల ఫ్రీజింగ్‌ను ఎత్తివేయాలని కోరారు.గ్రామ సర్పంచ్‌ల హక్కులు అధికారుల కోసం ,గ్రామ స్వరాజ్యం కోసం జేఏసీ కృషిచేస్తుందని నేతలు కోరారు."ఓ ప్రభుత్వమా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి..అనే డిమాండ్‌తో ఈనిరసన ధర్నా నిర్వహించారు.సౌదానిభూమన్నయాదవ్,మధుసూదన్‌రెడ్డి,బోడ లక్ష్మణ్, రాపాక నాగయ్య, బీరప్ప తదితర సర్పంచుల జేఏసీ నేతలు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ డైరెక్టర్ రవీంద్రా రెడ్డిపై విద్యార్థి సంఘాల తీవ్ర ఆగ్రహం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆటోనమస్ కాలేజీల వ్యవహారాల డైరెక్టర్ డాక్టర్ రవీంద్రా రెడ్డి ప్రవర్తనపై జేఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడ్డాయి. విశ్వవిద్యాలయానికి వ్యతిరేకంగా, ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు తొత్తులా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలతో ఆయనపై తక్షణంగా విచారణ జరిపి, తప్పుదొర్లితే తొలగించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. విద్యార్థి నేతలు వెల్లడించిన వివరాల ప్రకారం, డాక్టర్ రవీంద్రా రెడ్డి జేఎన్టీయూహెచ్ అనుబంధ ప్రైవేట్ కాలేజీల ఇన్స్పెక్షన్ ప్రక్రియలో నిబంధనలను ఉల్లంఘిస్తూ, యూనివర్సిటీ సమగ్రతను దెబ్బతీస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా, అర్హత లేని వ్యక్తిని ఒక ప్రైవేట్ కాలేజీ ప్రిన్సిపల్‌గా నియమించడానికి నిబంధనలను తారుమారు చేసి, ఫాక్ట్ ఫైండింగ్ కమిటీ (ఎఫ్‌ఎఫ్‌సీ) విచారణలోనూ ఇది వెల్లడైందని చెప్పారు. అంతేకాకుండా, యూనివర్సిటీకి సంబంధించిన రహస్య సమాచారాన్ని ప్రైవేట్ మేనేజ్‌మెంట్‌లకు లీక్ చేసి, అనుబంధ ప్రక్రియలో పారదర్శకతను పూర్తిగా నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ కరుణాకర్ రెడ్డి, జవ్వాజి దిలీప్, అశోక్ గౌడ్, తేజ, లకావత్ భాను ప్రకాష్ నాయక్, జగన్ తదితరులు కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి, టెక్నికల్ ఎడ్యుకేషన్



కమిషనర్, జేఎన్టీయూహెచ్ వైస్ ఛాన్సలర్‌లకు వినతి పత్రం సమర్పించారు. డాక్టర్ రవీంద్రా రెడ్డి ప్రవర్తన యూనివర్సిటీ ప్రతిష్ఠను దిగజార్చి, విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరోపణలు నిజమైతే కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పర్యవేక్షణ బలోపేతం చేయాలని విద్యార్థి నేతలు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల న్యాయ హక్కులను పరిరక్షిస్తూ, జేఎన్టీయూహెచ్ పరిపాలనపై ప్రజల విశ్వాసం నిలబెట్టే విధంగా తెలంగాణ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆగస్ట్ 5న వెంకన్న ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

## బ్రహ్మోత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఆగస్ట్ 5 నుండి 9 వ తేది వరకు 5 రోజుల పాటు ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి పర్యవేక్షణలో ఘనంగా నిర్వ హించనున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణాచార్యులు తెలి పారు. శుక్రవారం ఆలయ ఆవరణలో బ్రహ్మోత్సవ ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం మాదరిగానే ఈ ఏడాది కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యం త వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. 5వ తేదీ మంగ ళవారం కోయిల అల్వార్ తిరుమంజ నం, అదే రోజు సాయంత్రం 5 గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణం, పల్లకి సేవ, స్వస్తి వాచ కం, శ్రీ విశ్వక్సేన ఆరాధన పుణ్యాహ వాచనం రక్షాబంధనం, ఋత్విక్వరణం మృత్సం సంగ్రహం, అంకురార్పణ ధ్వజపటా దివాసం, ఆరగింపు, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించనున్నారు.6 న గరుడ హోమం, 7న ఎదుర్కోళ్ళు, అనంతరం స్వా మివారి కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. సాయంత్రం 6 గంటలకు హనుమత్ సేవ రథో త్సవం, 8 సుదర్శన హోమం, మహా పూర్ణా హుతి, చక్రస్నానం, వసంతోత్సవం, మహాకుం భ సంప్రోక్షణ, అనంతరం ఆరగింపు, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం శ్రీ పుష్పయాగం, ద్వాదశారాధన, సప్తావర్ణాలు, ధూపోత్సవం, డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి, 9న ఉత్సవాంత స్నపనం, అర వణి కైంకర్యం,ఆరగింపు, మంగళాశాసనము, ఆచార్య ఋత్విక్ సన్మానం,తీర్థ ప్రసాద గోష్ఠి కార్యక్రమాలు ఉంటాయి. ఆలయంలో పాంచ రాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమా లు జరుగుతున్నాయి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకటరమణాచార్యులు, క్లర్క్ సంద్ర సుధా కర్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సానాది శంకర్, పి.గణేష్, ఎం.హేమంత్ కు మార్, జి.శ్రీధర్, వి.రవీందర్ రెడ్డి,వి.అగోండ, అనిత, పద్మావతి, రత్నాకర్ రావు,సురేష్ కుమార్ సింగ్, మాజీ చైర్మన్, రాందాస్ సం తోష్ ముదిరాజ్, మాజీ ధర్మకర్త ఎం.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

### నాంపల్లి మండల నూతన తహసీల్దార్ మహ్మద్ నయీముద్దీన్‌ను కలిసి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపిన మండల సిబ్బంది

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః నాంపల్లి మండల నూతన తహసిల్దార్‌గా మహ్మద్ నయీముద్దీన్ శుక్రవారం మధ్యాహ్నం మండల కార్యాలయంలో నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు తహసిల్దార్ అయిన ఎం. ప్రేమ్‌కుమార్‌ను ఖైరతాబాద్ మండలానికి బదిలీ చేయగా, అక్కడి మండలంలో విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ మహ్మద్ నయీముద్దీన్‌ను నాంపల్లి మండలంకు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి గురువారం ఆకస్మాత్తుగా ఇద్దరు తహసిల్దార్లను బదిలీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల డిప్యూటీ తహసిల్దార్ బి. విశ్వేశ్వర్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జె. అశ్విన్‌కుమార్,సర్వేయర్ ఏ. శేషుకుమార్,సీనియర్ అసిస్టెంట్ నరేష్‌లు ప్రత్యేకంగా మండల నూతన తహసిల్దార్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ నయీముద్దీన్‌నుకల్సి పూలబొకే అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు.



# సత్కారం




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గత కొన్ని దశాబ్దాలుగా గాన రంగానికి తన వంతుగా గాయనిగా ఎనలేని సేవలంది స్తున్న చుండూరు సుజాత తన వయస్సు ను లెక్క చేయకుండా మానసిక ధైర్యం తో కొన్ని గంటల పాటు అన్నమయ్య సంకీర్తనలను మధురం గానం చేసి తన గాన ప్రతిభను నిరూపించుకున్నారని పలువురు వక్తలు ఆమెను కొనియాడారు. శ్రీ శాంతి స్వరా ర్చన సంగీత సంస్థ ఆధ్వర్యంలో మధుర గాయని లక్ష్మి శాంతి సమర్పణలో శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా వెంకట కళా దీక్షితులు కళా వేదిక లో అన్నమయ్య సంకీర్తన గానావళి శీర్షిక పేరుతో అన్నమయ్య సంకీర్తన గాన గోష్టి కార్యక్రమం జనరంజకంగా సాగింది. ఈ సందర్భం గా జరిగిన సభా కార్యక్రమం లో వంశీ సంస్థ ల రథసారథి శిరోమణి డాక్టర్ వంశీ రామరాజు, జాతీయ, అంతర్జాతీయ గాయకుడు చింతల పూడి త్రినాథ రావు, శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళా జనార్దన మూర్తి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి చింత పట్ల వెంకటాచారి, కో- ఆర్డినేటర్ మధుసూదన్ రావు, గాయకుడు మురళీ కోటంరాజు వీరంతా మాట్లాడుతూ గాయని చుండూరు సుజాత పలు అన్నమయ్య సంకీర్తన లను రాగభావ యుక్తంగా గానం చేశారని అన్నారు. అదే విధంగా సినీ నేపథ్య గాయని పీ. సుశీల అవార్డు గ్రహీత, బహుగళ గాయని లక్ష్మి శాంతి పలు అన్నమయ్య సంకీర్తనలను మధురం గానం చేసి గాన ప్రియుల మన్ననలు అందుకున్నారని వక్తలు ఆమెను కొనియాడారు. ఈ సందర్భం గా గాయని చుండూరు సుజాత ను సభలో పాల్గున్న అతిథులు ఘనంగా సత్కరించి, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వారిచే జీవన సాఫ ల్య పురస్కారం ప్రదానం చేశారు. ముందుగా జరిగిన అన్నమయ్య సంకీర్తన లను గాయనీ మణులు సుజాత, లక్ష్మి శాంతి మధురంగా గానం చేశారు. సుమారు కొన్ని గంటల పాటు హాయిగా జరిగిన అన్నమాచార్య సంకీర్తన లు గాన ప్రియుల హృదయాలను దోచుకున్నాయి. కీ బోర్డు పై బూర్గుల సత్యదేవ్ సహకారం అందించారు.

### చిలకలగుడా (యు.పీ.హెచ్.సి) ఆసుపత్రి ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం




సీతాఫలమండి మేజర్ న్యూస్: ముక్త భారత్ అభియాన్ లో భాగంగా శుక్రవారం రోజున (యు.పీ.హెచ్.సి) చిలకలగూడా ఆసుపత్రి ఆధ్వర్యంతో (టి.బి) స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యాలయంలో ఎస్‌పిహెచ్‌ఓ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఏలిజబెత్, డాక్టర్ సరిత్ క్షయ వ్యాధి లక్షణాల చికిత్స విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి వర్కర్లు పాల్గొన్నారు.



బోనాలు సందర్భంగా జూబ్లీహిల్స్ లో పలు ప్రాంతాల్లో మాగంటి వజ్రనాథ్ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రగడ్డ లో మాగంటి వజ్రనాథ్ అమ్మవారికి బోనాల పండుగకు హాజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించారు. **మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్**

# 23న విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

● వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపుకు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ● ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బంద్ గోడ పత్రిక విడుదల ● ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనెల 23న తలపెట్టిన విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర నేతలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం బందుకు సంబంధించిన గోడ పత్రికను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్లో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ బందుకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత బంద్ కు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, బంద్ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్. బాలక్రిష్ణ, సల్మాన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ వాణి మాధురికి పీహెచ్‌డి

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని వాణి మాధురి వెలవలపల్లిని డాక్టరేట్ వరించింది. భవిష్యత్తు క్షయ, క్యాన్సర్ నిరోధక ఏజెంట్లుగా కొత్త ఆక్సిండోల్ ఉత్పన్నాల రూపకల్పన, అభివృద్ధిపై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, సహ-మార్గదర్శి రసాయన శాస్త్ర ప్రొఫెసర్ గుండ్ల రాంబాబు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ వాణి మాధురి అధ్యయనం మైకోబాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్, బ్రూటన్స్ టైరోసిన్ కినేస్ లను లక్ష్యంగా చేసుకుని నూతన ఆక్సిండోల్ ఆధారిత సమ్మేళనాల అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు. ఇది వివిధ క్యాన్సర్లు, స్వయం ప్రతిరక్షక (ఆటో ఇమ్యూన్) వ్యాధులలో చిక్కుకున్న కీలకమైన ఎంజైమ్ అని తెలిపారు. ఈ పరిశోధన ఔషధ-నిరోధక ట్యూబర్ క్యులోసిస్ యొక్క పెరుగుతున్న ప్రపంచ సవాలును పరిష్కరిస్తుందని,క్యాన్సర్ చికిత్సకు ఆశాజనక మైన మార్గాన్ని చూపుతుందన్నారు.ఈ అధ్యయనం కొత్త సమ్మేళన భాండాగారాన్ని సృష్టించడానికి దారితీసిందని, అనేక ఉత్పన్నాలు ఇన్-విట్రో, కంప్యూటేషనల్ మోడల్ లలో బలమైన క్షయ, క్యాన్సర్ నిరోధక



కార్యకలాపాలను ప్రదర్శిస్తాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 9బి, 9సి, 15ఏ, 9ఇ, 13బి, 13ఇ సమ్మేళనాలు జాతుల గణనీయమైన నిరోధాన్ని ప్రదర్శించాయని, ముఖ్యంగా 9ఎచ్, రామ్స్ క్యాన్సర్ కణాలకు వ్యతిరేకంగా శక్తివంతమైన సైటోటాక్సిసిటీతో ఎంపిక చేసిన బీటీకే నిరోధకంగా ఉద్భవించిందని, ఇది మరింత ఔషధ అభివృద్ధికి ప్రధాన వనరుగా సామర్థ్యాన్ని చూపుతుందన్నారు.డాక్టర్ వాణి మాధురి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్లు ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## గేమ్‌పాయింట్ సాంక్టా మారియా స్కూల్ భాగస్వామ్యంతో,

# పికిల్‌బాల్ కోర్టుల ప్రారంభం, చైర్మన్ - అధ్యక్షుడు ఆరోగ్య రెడ్డి

### సమాజంలో శారీరక దృఢతను ప్రోత్సహించాలనే స్కూల్ నిర్ణయం

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: శేరిలింగంపల్లిలో సాంక్టా మారియా ఇంటర్నేషనల్ స్కూల్, హైదరాబాద్‌లోని ప్రముఖ క్రీడా సంస్థ గేమ్‌పాయింట్‌తో కలిసి తమ క్యాంపస్ లో ఐదు అత్యాధునిక పికిల్‌బాల్ కోర్టులను ప్రారంభించింది .ఈ కోర్టులను శుక్రవారం స్కూల్ చైర్మన్, అధ్యక్షుడు ఆరోగ్య రెడ్డి, ప్రిన్సిపల్ హేమలత సంజయ్ చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు,సిబ్బంది విద్యార్థులు స్నేహపూర్వక మ్యాచ్‌లో పాల్గొన్నారు. ఈ, స్కూల్ హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్రీడా సంస్థ గేమ్‌పాయింట్‌తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది.త ద్వారా పాఠశాల తరవాత ప్రొఫెషనల్ కోచింగ్ ప్రోగ్రామ్‌లు అందించనున్నట్లు పాఠశాల ఆధునిక క్రీడా వసతులను విశాల సమాజానికి అందుబాటు లోకి తేర్చనున్నట్లు వెల్లడించారు. సెయింట్ మేరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూల్ చైర్మన్, అధ్యక్షుడు ఆరోగ్య రెడ్డి ప్రారంభోత్సవంలో మాట్లాడుతూ,ఈ కొత్త పికిల్‌బాల్ కోర్టులు ఆరోగ్యం,ఆనందం, సమాజ పరస్పర బంధాన్ని పెంపొందించేందుకు గొప్ప అడుగు.పాఠశాల తరవాత సమయాల్లో ఈ పికిల్‌బాల్ కోర్టులు సహా ఇతర ప్రామాణిక క్రీడా వసతులను గేమ్‌పాయింట్ నిర్వహించనున్నారు. ఉదయాన్నీ, సాయంత్రాలూ కోర్టులు ఖాళీగా ఉంటాయి కాబట్టి, వాటిని ప్రజల కోసం అందుబాటులోకి తేర్చాలని నిర్ణయించాం ఇది మనకు మద్దతు ఇచ్చే సమాజానికి మనం తిరిగి ఇచ్చే విధానం అన్నారు. సహవ్యవస్థాపకుడు సీఈఓ ఆదిత్య రెడ్డి



మాట్లాడుతూ "పాఠశాల సమయాలకు మించి క్రీడా మౌలిక సదుపాయాలను నిర్వహించడానికి మేము భాగస్వామ్యం చేసుకున్న మూడవ పాఠశాల ఇది. సాంక్టా, ఇంటర్నేషనల్ స్కూల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, క్రికెట్ కోసం అద్భుతమైన సౌకర్యాలను అందిస్తుంది. పికిల్‌బాల్‌ను జోడించడంతో, విద్యార్థులు ఇప్పుడు ప్రధాన క్రీడల పూర్తి స్పెక్ట్రంను పొందగలుగుతున్నారు. పికిల్‌బాల్ అనేది ముందస్తు అనుభవం లేదా కఠినమైన శిక్షణ అవసరం లేని ఆహ్లాదకరమైన సులభమైన క్రీడ. రాకెట్ క్రీడలు ఆడిన ఎవరైనా దీన్ని త్వరగా నేర్చుకోవచ్చు. విశ్రాంతి తీసుకోవడానికి ఆనందించడానికి చూస్తున్న కార్పొరేట్ ఉద్యోగుల లో ఇది ప్రత్యేకంగా ప్రాచుర్యం పొందింది.

# చిలకలగూడా బోనాలు ఉత్సవాలకు ఎమ్మెల్యే పద్మారావుకు ఆహ్వానం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చారిత్రాత్మక చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయంలో బోనాలు వేడుకలు సంప్రదాయబద్ధంగా, ఏ ఇబ్బందులు లేకుండా నిర్వర్తించాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధికారులను ఆదేశించారు. చిలకలగూడా కట్ట మైసమ్మ దేవాలయం ఉత్సవ కమిటీ చైర్మన్ గుంటి కృష్ణ, ఆలయం కార్యనిర్వహణాధికారి మహేందర్ గౌడ్‌ల నేతృత్వంలోని బృందం మోండా మార్కెట్ టకార బస్తీలోని పద్మారావు గౌడ్ నివాసాన్ని శుక్రవారం శనివారం సందర్శించి ఆహ్వాన పత్రికను అందించింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తీరుగానే ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు.

# వరద నీటి ప్రాంతాల్లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: శుక్రవారం కురిసిన భారీ వర్షాల వల్ల మల్కాజిగిరి డివి జన్ లోని పలు ప్రాంతాల్లో వర్షపు నీరు నిలవ డంతో స్థానిక కార్పొరేటర్ శ్రవణ్ ఆయా ప్రాం తాలల్లో పర్యటించారు. మాన్ సూన్ ఎమర్జె న్సీ టీంలను హైడ్రా వారికీ బదిలీ చేయడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పీఏ గంగాధర్ కు ఫోన్ చేసి వెంటనే రెస్క్యూ టీంలను మల్కా జిగిరికి పంపించాలని కోరారు. దీంతో ఎస్ఏ ఫ్ఓ చంద్రశేఖర్ తదితరులు మల్కాజిగిరికి చేరుకుని నీటిని తొలగించారు. అదే విధంగా సర్దార్ పటేల్ నగర్ లో వేసిన నూతనంగా పైప్ లైన్ వేయడంతో విజయవంతంగా వర ద నీరు తరలించారు. దీంతో మిగిలిన వీధు ల్లో కూడా ఈ పనులు చేపట్టాలని కార్పొరేట ర్ శ్రవణ్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నవీన్, రమే ష్, హైడ్రా సీఐ చంద్రశేఖర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమీక్షా సమావేశం



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :గాంధీనగర్ డివిజన్ లో ఆదివారం జరగనున్న ఆషాడం బోనాల జాతర సందర్భంగా ప్రభుత్వం ద్వారా చేసే పండుగ ఏర్పాట్లపై గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ జీ హెచ్ఎమ్‌సీ ,లా అండ్ ఆర్డర్,ట్రాఫిక్,జలమండలి, ఎలక్ట్రికల్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో బోనాల పండుగ సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు. నల్ల పోచమ్మ ఉప్పలమ్మా తల్లి దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ, పండగ ఏర్పాట్లు కు అధికారులు సమన్వయంతో సహరించాలని కోరారు.పోలీసు శాఖ వారు భక్తుల రద్దీని క్రమబద్ధీకరించే విధంగా ట్రాఫిక్ అంతరాయం నిర్మూలించే విధంగా అన్ని ముఖ్యమైన దేవాలయాల వద్ద బారికేడ్లను మరియు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. దేవాయలవద్ద వ్యర్థాలు తొలగించేందుకు జీ హెచ్ ఎమ్ సీ సిబ్బంది కవర్లను అందచేసి ఎప్పటికపుడు పారిశ్యుద్ధ సిబ్బంది పనులు చేపట్టాలని సూచించారు.అమ్మవార్ల దేవాలయాల వద్ద అంధకారం లేకుండా విద్యుత్త్ దీపాల ఏర్పాటు కు ఎలక్ట్రికల్ సిబ్బంది, మంచినీటి సౌకర్యం లో లోటుపాట్లు లేకుండా జలమండలి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గారు ఆదేశించారు. సమావేశంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ , జీ హెచ్ ఎమ్ సీ డిప్యూటీ కమిషనర్ రామానుజన్ రెడ్డి, డా" ప్రవీణ, వాటర్ వర్క్స్ మేనేజర్ కృష్ణ మోహన్,చిక్కడపల్లి మరియు ముషీరాబాద్ సబ్ ఇన్స్పెక్టర్లు కరీమ్, జి.దుర్గ వారి సిబ్బంది బీజేపీ డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీకాంత్, ఎం.ఉమేష్,ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, సాయి కుమార్,ప్రశాంత్, ఆలయ కమిటీ సభ్యులు సాయి కీర్త్, శివ ప్రసాద్,%ంతీ% శివ కుమార్, శ్రీధర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పీ.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ




హైదరాబాద్ బీ మేజర్ న్యూస్‌బీ ఎస్. మక్త రైల్వే గేట్ వద్ద గల ప్రభుత్వ హై స్కూల్( రాజ్ భవన్ ఎదురుగా ) లో పీ.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులను టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీ.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి పంపిణీ చూశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ మహమూద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

# జలమండలి ఎస్ఆర్ నగర్ ప్రాంగణంలో ఘనంగా బోనాల ఉత్సవాలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జలమండలి ఓ అండ్ ఎం డివిజన్-6 ఎస్ ఆర్ నగర్ కార్యాలయంలోని ఆలయంలో బోనాలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ ప్రాంగణంలోని దుర్గాదేవి ఆలయంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఈడీ మయాంక్ మిట్టల్, డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలమండలి సీజీఎం ప్రభు, జీఎం ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో డైరెక్టర్లు ప్రవీణ్ కుమార్, సుదర్శన్, శ్రీధర్, అమరేందర్ రెడ్డిలతో పాటు సీజీఎంలు, జీఎంలు, రిటైర్డ్ అయిన డైరెక్టర్లు పాల్గొన్నారు.

# గాయని భూదేవికి డా.ఉప్పులూరి మల్లికార్జున శర్మ స్మారక పురస్కారం ప్రదానం

ముషీరాబాద్,మేజర్న్యూస్ : జానకి మల్లికార్జున చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గాంధేయవాది,నిరాంబర రాజకీయవేత్త అజాతశతృవు,కళాపిపాసి డా.ఉప్పులూరి మల్లికార్జున శర్మ87వ జయంతి సభ త్యాగరాయగానసభలో నిర్వహించారు. పూర్వ అధ్యక్షులు, ఏపీ పురభుత్వ మద్యవిమోచన ప్రచార కమిటీ,పూఊర్వ కార్యదర్శి రవీంద్రభారతికి పనిచేసారు డా.ఉప్పులూరి మల్లికార్జున శర్మ.దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, డా.కేవీరమణాచారి,మండలి బుద్ధప్రసాద్, వి.హనుమంతరావు, డా.కేవీపీ రామచంద్రరావు, డా.సీఎన్.గోపినాథ్‌రెడ్డి, ఉత్తేజ్ సినీనటుడు అతిథు లుగా హాజరయ్యారు. కందుకూరి సత్యవతి శిష్యబృందంచే భరతనా ట్యప్రద ర్శన,దేశభక్తిగీతాలాపన నిర్వహించారు. తెలుగు కోకిల భూదేవి కి డా.ఉప్పు లూరి మల్లికార్జున శర్మ స్మారక పురస్కారాన్ని ప్రదానం చేసారు. హైకోర్టు న్యాయమూర్తి ఉప్పులూరి శ్రీనివాసశర్మ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.



# దొడ్డ వెంకటేశ్వర్లుకు ఘనంగా జన్మదిన వేడుకలు

## సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) : అంబర్పేట్ సీనియర్ సిటిజన్ వాకింగ్ గ్రూప్ నుండి పద్మ పాండురంగం పయ్యావుల సత్తయ్య ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు పుట్టినరోజును మిత్రులందరు కలిసి తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులందరు కలిసి శాలువా తో సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అలైబాలై తీసుకుంటూ మిఠాయిలు పంచుకున్నారు . అనంతరం దొడ్డ వెంకటేశ్వర్లు తన పుట్టినరోజును గుర్తుపెట్టుకుని కుటుంబ సభ్యుల మధ్య ఒక వేడుకల జరిపినందుకు ఆనందం వ్యక్తం చేశారు. నా పుట్టినరోజు కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన మిత్రులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మ పాండురంగం , దేవరుప్పుల కుమార్, మెరుగు మనోజ్ యాదవ్, గడ్డమీద సత్యనారాయణ, నామాల కృష్ణ, గంగాధర్, పయ్యావుల సత్తయ్య, పూజారి సోమయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, తండు అంజయ్య గౌడ్, కొండ హంశారామ్, దేవేందర్, ఆర్టీసీ రాములు, దయాకర్ , కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషకు ప్రమాదం లేదు

## పూర్వ గవర్నర్ విద్యాసాగర్ రావు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆంగ్ల భాష గురించి గొప్పలు చెప్పుకుంటున్నా ఆ భాష మాట్లాడే వారు ఈనాటికీ అల్ప సంఖ్యామకులేనని, గ్రామాలతో సహా తెలుగు అంతటా పరిఢవిల్లుతున్నదని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. శాంతా వసంతా ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ సారస్వత పరిషత్ లోని డాక్టర్ దేవులపల్లి రామానుజ రావు కళామందిరంలో జరిగిన ఆచార్య అనుమాండ్ల భూమయ్య రచించిన డా.సి నారాయణ రెడ్డి కథా కావ్య సమాలోచన గ్రంథావిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తెలుగు భాష గొప్పదనాన్నిఈ తరానికి పరిచయం చేయడానికి విరివిగా సాహిత్య కార్యక్రమాలు జరగవలసిన అవసరం ఉందని తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ 25 ఏళ్ళ ప్రాయం నిండక ముందే డాక్టర్ సి .నారాయణ రెడ్డి నాగార్జునసాగరం,ఆ తర్వాత కర్పూర వసంత రాయలు,విశ్వనాథ నాయడు,రుతు చక్రం కథాత్మక గేయకావ్యాలు వరుసగా రచించి సాహిత్య లోకంలో సుప్రసిద్ధులయ్యారని తెలిపారు. పరిశోధకుడు జిబి శంకర్రావు గ్రంథాన్ని పరిచయం చేస్తూ కావ్యగతమైన సాహిత్య విశేషాలను విద్యార్థులకు సైతం సులభంగా అర్థమయ్యే విధంగా ఆచార్య అనుమాండ్ల భూమయ్య ఈ గ్రంథాన్ని రచించారని తెలిపారు. అనుమాండ్ల భూమయ్య ఈ గ్రంథాన్ని శాంతా వసంతా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కే ఐ వరప్రసాద్ రెడ్డికి అంకితం ఇచ్చారు.వర ప్రసాద్ రెడ్డి పై రాసిన అంకిత పద్యాలను గానం చేశారు. నారాయణ రెడ్డి తో అనుబంధం,భూమయ్య సాహితీ మూర్తిమత్వంపై గౌరవం వల్ల కృతిని స్వీకరించే అవకాశం తీసుకున్నానని వరప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య సభను నిర్వహించారు. ట్రస్టు కార్యదర్శి తొడుపునూరి నవీన్ వందన సమర్పణ చేశారు.



జవహర్ నగర్ మదర్ ల్యాండ్ స్కూల్ లో బోనాలు ఉత్సవాలు నిర్వహించిన విద్యార్థులు. **జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్.**

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వైదేహినగర్‌లో జరుగుతున్న రోడ్డు పనులను శుక్రవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, లెవెల్స్ సరిచూసుకుంటు నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎఈ గోపాలకృష్ణ, వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్‌రెడ్డి,ఎస్‌కెడినగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కిషన్‌రావు, జంగారెడ్డి, కోశాధికారి శివరాంప్రసాద్, జాయింట్ సెక్రటరీ నరసింహారెడ్డి, సీనియర్ సిటిజన్ కోశాధికారి జయరామక్రిష్ణ, శ్రీధర్, మాల్యాద్రి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టు వస్త్రాలు, పూజా సామాగ్రి పంపిణీ



ప్రజలకు అండగా ఉంటున్న బాబా అభినందనీయుడు – వివేక్ వెంకటస్వామి

ఎర్రగడ్డ.మేజర్న్యూస్.. బోరబండ డివిజన్ పరిధిలో గల అమ్మవారి దేవాలయాలకు రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా శుక్రవారం పట్టు వస్త్రాలు, పూజా సామాగ్రిని అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గత 10 యేండ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాల నుండి విముక్తి కలిగించాలన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనకు పెద్ద పీట వేస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కార్యచరణ రూపొందించుకొని ఆ దిశగా ముందుకు సాగుతుందని తెలియజేస్తు కులమతాలకతీతంగా తమ డివిజన్‌లోని ప్రజలకు తోడుగా ఉంటు వారి మన్ననలు పొందుతున్న బాబా ఫసియుద్దీన్ ఎంతో అభినందనీయుడు. ఈ మేరకు ప్రతీ సంవత్సరం ప్రతీ పండుగకు తమ వంతుగా సహాకారం అందించడం దీనికి నిదర్శనం. ఇందులో భాగంగా 20న జరుగు బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని నేడు 25కు పైగా అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు పట్టు వస్త్రాలు, పూజా సామాగ్రి అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థకు అత్యాధునిక వైద్య పరికరాలు

## సీఎస్ఆర్‌లో భాగంగా - ఇండియన్ ఆయిల్ అందజేత




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఇండియన్ ఆయిల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో భాగంగా తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థకు రూ.22.01 కోట్ల గ్రాంట్‌ను మంజూరు చేసింది. ఈ గ్రాంట్‌తో రెండు ప్రపంచ స్థాయి డయాగ్నస్టిక్ వ్యవస్థల ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. అవి 3 టెస్లా ఎంఆర్ఐ స్కానర్ (14 కోట్లు), 4డి సీటీ సిమ్యులేషన్ సిస్టమ్ (8 కోట్లు). తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడిచే ఈ వైద్య విద్యాసంస్థలో ఆరోగ్య సేవల సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. ఈ అధునాతన పరికరాల ద్వారా ప్రతి ఏటా 2.5 లక్షల మందికి పైగా రోగులు ప్రయోజనం పొందనున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అత్యాధునిక వైద్య నిర్ధారణ, చికిత్స ప్రణాళిక సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సందర్భంగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి వర్చువల్ గా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ డైరెక్టర్ (మార్కెటింగ్) వీ సతీష్ కుమార్, టీటీడీ చైర్మన్ బొల్లినేని రాజగోపాల నాయుడు, టుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యుడు డాలర్ దివాకర్ రెడ్డి, శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్, ఇండియన్ ఆయిల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (హెచ్ఆర్) ఎంఆర్ దాస్, సీజీఎం (ఎఫ్) ఏఆర్వీ బద్రీనాథ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యుపిఐ లావాదేవీలను విస్తరించడానికి ఫినో పేమెంట్స్ బ్యాంక్ యుపిఐ ఐడి "గతి"

జూబ్లీహిల్స్, మెజర్ న్యూస్ , బ్యాంకింగ్‌ను సులభంగా, సరళంగా మరియు సౌకర్యవంతంగా మారుస్తూ, ఫినో ఫేమెంట్ బ్యాంక్ ఇప్పుడు కొత్త బ్యాంక్ ఖాతా తెరవగానే కస్టమర్లు తక్షణమే లావాదేవీలు చేయగలిగేలా దృష్టి పెట్టింది. ఈ లక్ష్యంతో, ఫినో ఈ రోజు "గతి" అనే కొత్త సేవింగ్స్ అకౌంట్‌ను విడుదల చేసింది, ఇది చాలా భారతీయ భాషల్లో 'వేగం' లేదా 'గతి ' అనే అర్థం కలిగి ఉంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి ఉన్న ఫినో బ్యాంక్ యొక్క 31791 మర్చంట్ పాయింట్లలో దేనిలోనైనా గతి సేవింగ్స్ ఖాతాను తెరిచి ప్రయోజనాలను పొందవచ్చు. జీరో బ్యాలెన్స్ గతి ఖాతాను %వఖ్జ% ప్రామాణీకరణ ద్వారా కేవలం రూ. 100 వన్-టైమ్ ఖాతా ప్రారంభ రుసుముతో తక్షణమే తెరవవచ్చు. వ్యాపారి సహాయంతో వారు తక్షణ లావాదేవీలను అనుమతించే యుపిఐ ఐడిని ఆటో-క్రియేట్ చేసే ఫినో మొబైల్ బ్యాంకింగ్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇంకా, ఖాతా నిర్వహణ ఛార్జీలు వార్షిక రుసుముకు బదులుగా ప్రతి త్రైమాసికంలో రూ. 50 మాత్రమే విధించబడతాయి, ఇది వినియోగదారులకు సౌకర్యవంతంగా సరసమైనదిగా చేస్తుంది. స్మార్ట్‌ఫోన్ కలిగినవారు కావచ్చు. ముఖ్యంగా బ్యాంకింగ్‌కు కొత్తగా చేరిన యువత, మహిళలు, వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల లాభార్థులు మరియు వృద్ధులు. వారు డబ్బు పంపడం లేదా స్వీకరించడం, జీతం, పెన్షన్ పొందడం, మర్చంట్ లేదా బిల్లు చెల్లించడం కోసం వేగవంతమైన బ్యాంకింగ్ సేవలు కోరుకుంటున్నారు.గతి ఫినో నుంచి గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగాన్ని పెంచే ఇన్నోవేటివ్ మరియు ఆర్థికంగా అనుకూలమైన సేవల జాబితాలో చేరింది. ఫినో పే యాప్ ద్వారా కస్టమర్లు ఎప్పుడైనా, ఎక్కడైనా ఇన్సూరెన్స్ కొనుగోలు చేయవచ్చు, డిజిటల్ గోల్డ్ కొనవచ్చు, రిఫరల్ లోన్ల కోసం అప్లై చేయవచ్చు.

Fino Payments Bank
फिनो पेमेंट्स बैंक

## తాన్సెన్ మొదటి వార్షికోత్సవం వేడుక టేల్స్ ఆఫ్ అరేబియా, రాయల్ కిచెన్ ఫెస్టివల్స్‌తో విందు




గచ్చిబౌలి మేజర్ న్యూస్ : నగరంలోని ప్రముఖ నార్త్‌వెస్ట్ ఫ్రాంటియర్ వంటకాల రెస్టారెంట్ 'తాన్సెన్' తన మొదటి వార్షికోత్సవాన్ని అద్భుతమైన పాకప్రదర్శనతో ఘనంగా నిర్వహిస్తోంది. 2024లో రాజభవనల శైలిలో ప్రారంభమైన తాన్సెన్, మొఘల్ ప్రభావిత అంతర్గత అలంకరణలతో, సమకాలీన నైపుణ్యంతో కూడిన శాశ్వత వంటకాల ద్వారా భోజన ప్రియులను ఆకట్టుకుంటోంది. ఈ సందర్భంగా, జూలై 17 నుండి 19 వరకు 'ది టేల్స్ ఆఫ్ అరేబియా ఫుడ్ ఫెస్టివల్' ను, జూలై 24 నుండి 26 వరకు 'రాయల్ కిచెన్ ఫుడ్ ఫెస్టివల్'ను నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అరేబియా ఫెస్టివల్‌లో, భారతదేశం-మధ్యప్రాచ్య రుచుల కలయికను ప్రఖ్యాత చెఫ్ పిన్ సృష్టించిన ప్రత్యేక వంటకాలతో పరిచయం చేయనున్నారు. రాయల్ కిచెన్ ఉత్సవం ద్వారా, భారత వలసరాజ్య కాలం నాటి ప్రతిష్టాత్మక ఆంగ్లో ఇండియన్ వంటకాలను ప్రతిభావంతులైన చెఫ్ అనుజ్ వాధవాన్ పునరుజ్జీవింపజేయనున్నారు. "తాన్సెన్ కేవలం రెస్టారెంట్ కాదు, భారత పాకశాస్త్ర వారసత్వాన్ని పంచుకునే కల. భవిష్యత్తులో ఈ మాయాజాలను దేశవ్యాప్తంగా విస్తరించాలనే సంకల్పం ఉంది," అని ఒఫ్రీస్ గ్రూప్ డైరెక్టర్ అమర్ ఒఫ్రీ తెలిపారు. "ఈ వేడుక మాకు అద్భుతమైన అతిథులను ఇచ్చిన హైదరాబాద్ పాకప్రియులకు నివాళి" అని జనరల్ మేనేజర్ నీరజ్ రాయ్ అన్నారు. ప్రత్యక్ష ప్రదర్శనలు, నేపథ్యానికి అనుగుణమైన అలంకరణలు, ప్రత్యేక కళాత్మక పానీయాలు ఈ ఉత్సవాల్లో భాగమని నిర్వాహకులు తెలిపారు. ప్రతి వంటకం కళాఖండంలా, ప్రతి క్షణం రుచులపై శాశ్వత ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని స్పష్టం చేశారు

# ఘనంగా ఏలెట్స్ హెల్త్ కేర్ ఇన్నోవేషన్ సమ్మిట్

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ భారతదేశ ఆరోగ్య రంగాన్ని డిజిటల్ మార్గంలో ముందుకు తీసుకెళ్లే దిశగా, ఏలెట్స్ టెక్నామెడియా సంస్థ లె మెరిడియన్ హోటల్ వేదికగా 16వ ఏలెట్స్ హెల్త్ కేర్ ఇన్నోవేషన్ సమ్మిట్ ను నిర్వహించింది. గురువారం ప్రత్యేక సమిట్‌లో ఆసుపత్రులు, ఫార్మా సంస్థలు, మెడ్‌టెక్ కంపెనీలు, డిజిటల్ హెల్త్ స్టార్టప్‌లు, పాలసీ మేకర్లు పాల్గొననున్నారు. సదస్సు అనంతరం హెల్తకేర్ ఎక్సెలెన్స్ అవార్డ్స్ కార్యక్రమం కూడా నిర్వహించారు. సమిట్ ముఖ్యాంశాలు: 175కుపైగా డెలిగేట్లు, 350 ఆరోగ్య రంగ నాయకులు పాల్గొననున్నారు. 100కు పైగా అవార్డ్ కేటగిరీలు %-% ఆసుపత్రుల నుంచి మెడ్‌టెక్ రంగం వరకు పాల్గొన్నారు. డిజిటల్ టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ, హెల్త్‌కేర్ సప్లై చైన్, ఫార్మా ఇన్నోవేషన్, ఇండియా%-%యూకే, ఎఫ్‌టిఎ (ఎఫ్టీఏ) లాంటి కీలక అంశాలపై చర్చలు జరిపారు. దేశంలోని ప్రముఖ ఆసుపత్రుల సీఈఓలు, ప్రభుత్వ ఆరోగ్య శాఖ ప్రతినిధులు, మెడ్‌టెక్ స్టార్టప్ వ్యవస్థాపకులు, ఫార్మా పరిశ్రమ నిపుణులు ఈ సదస్సు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా, ఆరోగ్య రంగంలో డిజిటలైజేషన్, ఇన్నోవేషన్, సురక్షిత డేటా వినియోగం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లే మార్గదర్శకత చర్చించారు.




## అధికారులతో కలిసి కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని సఫిల్ గూడ చెరువు వద్ద కొత్తగా ఏర్పాటు చేయబోతున్న సివరేజ్ డైవ ర్షన్ పైప్ లైన్ పనుల కోసం గురువారం కార్పొరేటర్ శ్రవణ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి స్థలపరిశీలన చేశారు. ఈ సందర్భం గా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ చెరువు లోకి మురికి నీరు చేరకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నానని చెప్పారు .ఇందులో భాగంగా పైప్ లైన్ ఏర్పాటు చేయ బోతున్నామని, దీనికి అవసరమైన స్థల పరి శీలన చేస్తున్నామని ఆయన తెలిపారు. అదే విధంగా చెరువు వెనక భాగాన బండ్ నిర్మా ణం, ఫెన్సింగ్ చేపడుతామని, త్వరలోనే ఎస్టిమేట్స్ పంపించనున్నట్లు ఆయన అధికా రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవి, నందుయాదవ్, మురళి గౌడ్, జోగు వెంకటేష్, శ్రీకాంత్, సూరజ్ సింగ్, గోపాల్ సింగ్, వెంకటేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిసి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని అందజేసిన టిపిసిసి కార్యదర్శి పాశం రాజేందర్ యాదవ్



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్: కార్వాన్ చౌరస్తాలోని చారిత్రాత్మకమైన శ్రీ దర్బార్ మైసమ్మ-శ్రీమహంకాళి అమ్మవారి ఉమ్మడి బోనాల ఉత్సవాలు ఈనెల 20,21వ తేదిల్లో భారీ ఏత్తున నిర్వహిస్తున్నందున, ఈ బోనాల పండుగ ఉత్సవాల్లో పాల్గొనాలంటూ శుక్రవారం టి.పి.సి.సి. కార్యదర్శి పాశం రాజేందర్ యాదవ్ ప్రత్యేకంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను బేగంపేట్‌లోని ప్రజా భవన్‌లో కల్సి,బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఇక్కడి దేవాలయాల్లో ప్రతి ఏటా బోనాల పండుగను తిలకించేందుకు వేలాదిగా భక్తులు తరలివస్తుంటారని,ఈ ఉమ్మడి బోనాల ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పాశం రాజేందర్ యాదవ్ తెలిపారు.

# విద్యార్థులకు చెక్కుల పంపిణీ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్న 21 మందికి పూర్తి కోర్సు విద్యా ఫీజు చెక్కుల పంపిణీ చేశారు. ముత్తూట్ సీ ఎస్ ఆర్ ఫౌండేషన్ సహకారంతో నిర్వహణ డాక్టర్ బి. విజయ రంగ మాధవి బెల్లం ఆధ్వర్యం లో ఈ కార్య క్రమం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ మెడికల్, ఇంజినీరింగ్, నర్సింగ్ కళాశాలల్లో చదువుతున్న మొత్తం 21 మంది విద్యార్థులకు వారి మొత్తం కోర్సు విద్యా ఖర్చు మద్దతుగా చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులు:10 మంది మెడికల్ విద్యార్థులు (ఎంబీబీఎస్) 10 మంది ఇంజినీరింగ్ విద్యార్థులు 1 నర్సింగ్ విద్యార్థి వీరు అందరూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్నారు.ఈ విద్యా సహాయ కార్యక్రమాన్ని యమగాని లక్ష్మి నారాయణ మేనేజర్ ముత్తూట్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫౌండేషన్ ద్వారా డాక్టర్ బి. విజయ రంగ (లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కోతపేట) డాక్టర్ బెల్లం మాధవి తెలంగాణ ఛాంబర్స్ అఫ్ కామర్స్ఇండస్ట్రీస్ విమెన్ ఇన్ బిజినెస్ కమిటి చైర్మన్ సమన్వయంతో జరిగింది. .ఈ కార్యక్రమం విద్యా సమానత్వానికి మరియు సామాజిక అభివృద్ధికి చక్కగ నిదర్శనం అయిందని ప్రముఖులు పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బూత్ స్థాయి నాయకుల సన్నాహక సమావేశం



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగల్ రావు నగర్ డివిజన్‌కు చెందిన బూత్ స్థాయి నాయకులతో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం యూసఫ్ గూడాలోని క్యాంప్ కార్యాలయంలో, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వం అమలుచేసిన పథకాలను అప్పటి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఎంత సమర్ధవంతంగా ప్రజలకు అందించారో గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఆయన గల అనురాగం, పట్టుదల ఈరోజు మీ గుండెల్లో ఆయనకు ఏర్పడిన స్థానం ద్వారా స్పష్టమవుతుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్. బి. నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,మీ బాధలు విన్నప్పుడు గోపీనాథ్ ఎంతగా ప్రజల కోసం కృషి చేశారో అర్ధమవుతుంది. ప్రజల గుండెల్లో ఆయన సుస్థిర స్థానం సంపాదించుకున్నారు," అని అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ ఇంచార్జి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, వెంగల్ రావు నగర్ కార్పొరేటర్ దేదీప్యా రావు, యూసఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ స్కూల్స్ ఛాంపియన్స్ 2025

## బాల్ త్రో గేమ్‌లో మొదటి స్థానంలో నిలిచి అవార్డు అందుకున్న మాన్విత




హైదరాబాద్, మేజర్‌న్యూస్ 2 న జింఖానా గ్రౌండ్స్‌లో క్రీడా పోటీలు నిర్వహించిన రంగారెడ్డి డిస్ట్రిక్ట్ అథ్లెటిక్స్ అసోసియేషన్.వివిధ పోటీలలో పాల్గొన చిన్నారులు. బాల్ త్రో గేమ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 8 ఏళ్ల చిన్నారి సిఎస్ఎన్ఎస్ మాన్విత.ఆమె సికింద్రాబాద్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్‌లో చదువుకుంటుంది.

# ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారిక చెక్కులు ఇవ్వాలి : కాంగ్రెస్ మహిళా నేతలు

అమీర్ పేట,మేజర్ న్యూస్:ప్రభుత్వం తరపున లబ్ధిదారులకు అందించాల్సిన చెక్కులను ప్రభుత్వ కార్యాలయాల్లో అందించాలని మాజీ మంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు కాంగ్రెస్ నేతలు సూచించారు. ఈ విషయమై వారు శుక్రవారం మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాక్రమాలను తన నివాసంలో నిర్వహిస్తూ ప్రోటోకాల్ వ్యవస్థను ఎమ్మెల్యే అవహేళన చేస్తున్నారన్నారు.కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి చెక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంటే వాటిపై స్టిక్కర్ వేసుకొని తన ఘనతగా ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు.అంతేకాకుండా మాజీ సీఎం కేసీఆర్ పేరును ప్రస్తావిస్తూ లబ్ధిదారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం



పేదల కొరకు ఖర్చు చేస్తున్న నిధులను కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ,ప్రోటోకాల్ పాటించకుండా కేసీఆర్ పేరు చెప్పి పంపిణీ చేయడం ఏంటని ప్రశ్నించారు.ప్రభుత్వ కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయంలో నిర్వహించాలి కానీ సొంత డబ్బులు ఇచ్చినట్టు ఇంట్లో చేయడం ఏంటని నిలదీశారు.ఇకనైనా తన తీరు మార్చుకోవాలని హితవు పలికారు.మరోవైపు అధికారులు కూడా ప్రోటోకాల్ విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని స్పష్టం చేశారు.పెండింగ్ లో ఉన్న కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల మంజూరుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కమర్ హమీద్,సనత్ నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు అశ్విని,అమీర్ పేట డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాజరాజేశ్వరి,బ్లాక్ ఉపాధ్యక్షురాలు పద్మావతి,ప్రధాన కార్యదర్శులు విజయలక్ష్మి,అనిత గుప్తా, అండాలు,సత్య,లక్ష్మి,దేవి,సునీత,నాగలక్ష్మి తదితర కాంగ్రెస్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు మేయర్ సూచనలి
- వర్ష ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి. అధికారులకు మేయర్ ఆదేశం



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన సాయం కోసం %+ఎవీజ% హెల్ప్ లైన్ 040బి21111111 నంబర్ కు కాల్ చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు.గురువారం సాయంత్రం మొదలైన వర్షం గ్రేటర్ హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కురిసింది. ఈ నేపథ్యంలో మేయర్ విజయలక్ష్మి గురువారం నగరవాసులను అప్రమత్తం చేయడం తోపాటు, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలు ఉన్నాయని, అత్యవసరమైతేనే బయటకు రావాలని లేదంటే ఇంటికే పరిమితం కావాలని సూచించారు. నగరవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మాన్‌సూన్ ఎమర్జెన్సీ, హైడ్రా బృందాలు ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆమె ఆదేశించారు.రోడ్డు పై నిలిచిన నేటి లో వృద్దులు, పిల్లలను అదే విధంగా నాలా వద్దకు వెళ్లకుండా చూడాలని కోరారు.మ్యాన్ హోల్స్ ఓపెన్ చేయ వద్దని మేయర్ నగర్ వాసులను కోరారు.అపద సమయంలో జి హెచ్ ఎం సి హెల్ప్ నంబర్ గాని హైడ్రా హెల్ప్ నంబర్ 90001 13667 కు సంప్రదించాలని మేయర్ కోరారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : మహ్మద్ రఫీ



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఈ వానాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదే విధంగా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహ్మద్ రఫీ తెలియజేసారు. శుక్రవారం చింతల్ డివిజన్ లో గల వివేకానంద్ నగర్ ప్రక్కన హెచ్ఎంటి ఖాళీ ప్రదేశంలో పిచ్చి మొక్కలు పెరిగి ఆ స్థలంలో కొందరు రాత్రి సమయంలో చెత్త వేయడం వలన దోమలు, పాములు, పందులు, అడవిలో గల జంతువులు రావడం, దుర్వాసనాతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని స్థానిక నాయకులు మహ్మద్ రఫీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన కాలనీ నాయకులతో కలిసి జెసిబితో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ ప్రజలందరూ జిహెచ్ఎంసి చెత్త ఆటోలోనే చెత్త వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శేఖర్ రావు, సంక్షేమ సంఘము అధ్యక్షులు సత్యం, ప్రధాన కార్యదర్శి సంతోష్, మాజీ అధ్యక్షులు నర్సింహా, చలమారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాదగిరి, గుండప్ప, అలీ, నరేష్, వహీద్ పాల్గొన్నారు.

## మండలి రాధాకృష్ణ యాదవ్‌ను కలిసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రముఖ సంఘ సేవకుడు మండలి రాధాకృష్ణ యాదవ్ ను శుక్రవారం రాత్రి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, బాధితులతో పాటు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నెల 15వ తేదీన మంగళవారం అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బోనాల పంపిణీ కార్యక్రమం లో ప్రోటోకాల్ విషయమై జరిగిన వివాదం లో కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిలో, క్షతగాత్రులైన గౌతమ్ నగర్ డివిజన్ కార్పొ రేటర్ మేకల సునీతయాదవ్ భర్త మేకల రాముయాదవ్ , మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, చిన్న యాదవ్ తదితరులకు మద్దతు తెలిపినందుకు మండలి రాధాకృష్ణ యాదవ్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, బిఆర్ఎస్ నాయ కులు బద్ధం పరశురాంరెడ్డి, జెఎసి వెంకన్న, జీకే హనుమంతరావు, అనిల్ కిషోర్ గౌడ్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, శ్రీనివాస్, శివగౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అడుగు ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి వైపు



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రతి అడుగు ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి వైపు అని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని విజయశ్రీ కాలనీలో పాదయాత్ర చేస్తూ స్థానికులు ఎదుర్కొంటున్న నిత్యజీవన సమస్యలపై విన్నవింపులు స్వీకరించి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కాగా, కాలనీ సంక్షేమ సంఘం ఒక మంచి ఆలోచనతో కాలనీలో ఖాళీగా ఉన్న ప్లాట్ లలో చెత్త వెయ్యకుండా బ్యానర్ ఆకర్షణీయంగా ఉందని డివిజన్లో మిగతా కాలనీ వాళ్లు ఆదర్శంగా తీసుకొని ఇటువంటి బ్యానర్లు చేపట్టి చెత్త నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి , రాజేష్, జంగయ్య యాదవ్, మధుసూదన్ రెడ్డి, నర్సింహారెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బ్రహ్మాచారి, సతీష్, లింగస్వామి యాదవ్, యాది రెడ్డి, వెంకటేష్ గౌడ్, రాజేశ్వర్ రెడ్డి, రుద్ర రెడ్డి, మహేందర్ రెడ్డి, విష్ణుమూర్తి, వెంకట్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రాజు, ఐలయ్య, బాలకోటి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,
సరూర్‌నగర్ మున్సిపాలిటీ రిపోర్టర్లు
ఆసక్తిగల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ‘వైశాలి అగర్వాల్’లో రాఖీ శ్రావణ మాసం కలెక్షన్

## • ఈ స్టోర్‌ను ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి సందర్శన • ఫ్యాషన్ ప్రియులకు ఇక పండగే



హైదరాబాద్, జులై 18, 2025: సంప్రదాయం, ఆధునికతకు అద్దం పడుతూ ‘వైశాలి అగర్వాల్’ సరికొత్త కలెక్షన్ కు శ్రీకారం చుట్టింది. రాబోయే రాఖీ పండుగ, శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్‌లోని వైశాలి అగర్వాల్ లో ఉన్న రాఖీ %ఽ% శ్రావణ మాసం కలెక్షన్ సందర్శకులను ఆకట్టుకుంటుంది. ఈ స్టోర్ ను ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డి సందర్శించారు. ఈ కలెక్షన్ లో ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. ఆమె వెంట కాస్ట్యూమ్ డిజైనర్ %ఽ% ఫ్యాషన్ మార్కెటియర్ భక్తి రెడ్డి, వైశాలి అగర్వాల్, కాళీ వ్యవస్థాపకురాలు వైశాలి అగర్వాల్ ఉన్నారు. ఈ సందర్భంగా నందిని రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. ‘నేను కాస్త మంచి బట్టలు వేసుకుంటున్నానంటే, అది వైశాలి వల్లే. నన్ను తిట్టి మరీ వేసుకునేటట్టు చేస్తోంది. ఇప్పుడు వేసుకున్న చొక్కా కూడా వైశాలిలోనిదే. సాధారణంగా ఏదో ప్యాంట్, కాటన్ షర్ట్ వేసుకొని తిరుగుతాను. పెళ్లిళ్లకు, ఫంక్షన్లకు వెళ్లేటప్పుడు మంచి డ్రెస్ వేసుకోమని చెప్తూ ఉంటుంది. ఇరవై సంవత్సరాలుగా మా మధ్య స్నేహం ఉంది. నాకు బట్టలు కావాలంటే ఇక్కడకే వస్తాను. బట్టలు చాలా బాగుంటాయి. సిటీలో ప్రీమియర్ డిజైనర్ ఆమె. అజ్రఖ్ కలెక్షన్ చాలా బాగున్నాయి. ఆమె డిజైన్ చేసిన దుస్తులు వేసుకుంటే చాలా కంఫర్ట్‌గా ఫీలవుతాను. నేను నేచురల్ ఫ్యాబ్రిక్స్‌నే ఇష్టపడతాను. అందుకే 99 శాతం కాటనే ధరిస్తాను. ముంబయి, చెన్నైలో కూడా ఈ స్టోర్స్ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను’ అని తెలిపారు. రాబోయే ప్రాజెక్టుల గురించి విలేకరులు అడగగా ‘సమంతతో ఒక చిత్రం ఉందని, ఒకటిన్నర నెలలో సెట్స్ పైకి వెళ్లనుందని చెప్పారు. ఈ సందర్భంగా వైశాలి అగర్వాల్ మాట్లాడుతూ ఈ సందర్భంగా వైశాలి అగర్వాల్ మాట్లాడుతూ శకుంతల కథ ప్రేరణతో ‘మిథులి’ని ప్రవేశపెట్టామన్నారు. ఈ కొత్త లైనప్‌లో సంప్రదాయ బెనారస్, అజ్రఖ్ హస్తకళతో ఎంబ్రాయిడరీ చేసిన క్లాసిక్, బోల్డ్ మోటిఫ్‌లు ఉన్నాయన్నారు. ఇది భారతీయ కళను ఆధునిక డిజైన్‌తో కలిపిన ప్రత్యేక కలెక్షన్ అన్నారు. రాబోయే



పండుగలు జరుపుకోవడానికి ఇదొక అద్భుతమైన వేదిక అవుతుందన్నారు. ఈ కలెక్షన్ భారతీయ చరిత్ర, భారతీయ హస్తకళ, భారతీయ సంస్కృతిని ఆధారం చేసుకుని రూపొందించామని తెలిపారు. ఈ థీమ్‌తో చాలా సంతోషంగా ఉన్నామన్నారు. కొన్ని మల్టీ డిజైనర్ స్టోర్లకు సరఫరా చేస్తున్నామన్నారు. కానీ ఇది మా ప్రధాన షోరూమ్ అన్నారు. ఈ తాజా కలెక్షన్ ధరలు రూ.15,000 నుంచి ప్రారంభమవుతాయని చెప్పారు. ఈ పండుగ సీజన్ సందర్భంగా వైశాలి అగర్వాల్, కాళీ బై వైశాలి, శివాసా ఫైన్ జ్యువెలరీ ప్రత్యేక కలెక్షన్ పరిచయం చేశాయి. ‘వైశాలి అగర్వాల్’ తాజాగా తన కలెక్షన్‌కు మరో ప్రత్యేక విభాగాన్ని ‘మిథులి’ ను పరిచయం చేసింది. ఇది శకుంతల కథకు ప్రేరణగా రూపొందింది. ఈ కొత్త కలెక్షన్‌లో సంప్రదాయ బనారస్, అజ్రఖ్ శిల్ప కళతో కూడిన క్లాసిక్ డిజైన్లు కలవు. భారతీయ కళను ఆధునిక డిజైన్‌తో మేళవిస్తూ రూపొందించిన ఈ శ్రేణిలో రాబోయే పండుగ సీజన్ జరుపుకునేందుకు అనువుగా ఉత్సవాలు, ప్రత్యేక సందర్భాల్లో ఆకర్షణీయంగా కనిపించే దుస్తులను అందిస్తుంది.‘కాళీ బై వైశాలి’ తాజాగా లేస్, లూమ్



Rakhi & Shravana Masam Collection showcased by Ms Vaishali Founder & Creative Head, Vaishali Agarwal & Kaalii by Vaishali

పేరుతో ఒక ప్రత్యేక కలెక్షన్ అందిస్తోంది. ఇది బ్రిడ్జర్టన్ శైలికి ప్రేరణగా రూపొందింది. విక్టోరియన్ శైలిని ప్రతిబింబిస్తూ ఉండే ఈ కలెక్షన్‌లో మన బ్రాండ్లకు ప్రసిద్ధిగాంచిన బ్లౌజులకు అందమైన కార్సెట్లు, టాప్స్, చిలిపిగా ఉండే క్విర్కీ టాప్స్ వంటి అనేక పేస్టల్ షేడ్స్ అందుబాటులో ఉన్నాయి. ఇవి భారతీయ చేనేత చీరలకు అద్భుతంగా జత చేయవచ్చు. కాళీ బ్రాండ్లో కొత్తగా కుంకుమ (కంజీవరం చీరలు), బుంటి (బనారస్ చీరలు) కూడా ఉన్నాయి. ఇవి సంప్రదాయ ఆకర్షణను కలిగి ఉంటూ.. ఆధునిక ఫ్యాషన్ ప్రేమికుల కోసం నూతన శైలిలో రూపుదిద్దుకున్నాయి. శివాసా ఫైన్ జ్యువెలరీ తన కొత్త కలెక్షన్ ఆవిష్కరించింది. అత్యున్నత నాణ్యత గల రత్నాలతో రూపొందించిన ఎన్నో ఆకర్షణీయమైన ఆభరణాలు ఇందులో ఉన్నాయి. ప్రత్యేకంగా నెక్ పీసులు, నిత్యం ధరించడానికి అనువుగా ఉండే మృదువైన డిజైన్లు కూడా ఉన్నాయి. ఈ రాఖీ పండుగను, శ్రావణ మాసాన్ని సంప్రదాయాన్ని గౌరవిస్తూ ఆధునికతకు సమానంగా ప్రాధాన్యం ఇచ్చే ఈ అద్భుతమైన కలెక్షన్లతో జరుపుకోవచ్చు.

**వైశాలి అగర్వాల్ గురించి.....** వైశాలి అగర్వాల్ ప్రయాణం ఒక తల్లి ప్రేమతో మొదలైంది. ఆమె కుమార్తె రెండు సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు.. చిన్నారితో పాటు ఎదిగే ఒక అందమైన కలను సాకారం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. చిన్న పిల్లల దుస్తుల బ్రాండ్‌గా మొదలైన ఈ ప్రయాణం క్రమంగా ఒక సామ్రాజ్యంగా అభివృద్ధి చెందింది. ఆమె కుమార్తె ఎదుగుదలతో పాటు వారి బంధాన్ని ప్రతిబింబిస్తూ వినూత్నంగా విస్తరించింది.

# పెన్షనర్ల ఐకాస ఉద్యమ సైరన్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: 23వ తేదీ శుక్రవారం చైర్మన్ కె. లక్ష్మయ్య అధ్యక్షతన తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల ఐకాస కోర్ కమిటీ సమావేశం సంఘ కార్యాలయంలో జరిగింది. పెన్షనర్ల ప్రధాన సమస్యలు, వాటి పరిస్థితి ప్రభుత్వ వైఖరిపై చర్చించడం జరిగింది. ఇటీవల ఉద్యోగుల ఐకాసతో ప్రభుత్వం, క్యాబినెట్ సబ్ కమిటీ, అధికారుల కమిటీ జరిపిన అధికారిక చర్చలలో పెన్షనర్లకు సంబంధించిన సమస్యలు చేర్చినప్పటికీ ఒక్క సమస్యపై కూడా సమగ్ర చర్చ జరపబడలేదని, ఆర్థికంతో సంబంధం లేని అంశములపై కూడా చర్చించబడలేదని ఒక డిఎ/ డిఆర్ విడుదల చేసి ప్రభుత్వం చేతులు దులిపేసుకుందని, పెన్షనర్లను గాలికి వదిలేసిందని రాష్ట్రంలోని సుమారు మూడు లక్షల మంది పెన్షనర్లు ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారని, 3 లక్షల మంది పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు, బంధువులు, మిత్రులు మొత్తం 45 లక్షల మందిని ప్రభావితం చేయగలరని ప్రభుత్వం ఇదే విధంగా నిర్లక్ష్య ధోరణి వహిస్తే నష్టపోయేది ప్రభుత్వమేనని చర్చలో పాల్గొన్న నాయకులు అభిప్రాయపడ్డారు. గత ఎన్నికల సందర్భంగా మద్దతు పలికి గెలిపించినా పెద్దగా ఫలితంలేదు. పెన్షనర్లవి గొంతెమ్మ కోరికలు కావని, చట్ట ప్రకారం మాకు రావాల్సినవి, ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో పెడుతూ వచ్చినవి మాత్రమే విడుదల చేయాలని కోరుతున్నామన్నారు. నగదు రహిత చికిత్స (ఇహెచ్ఎస్)కు మా వంతుగా నెలకు రూ. 500/- ఇస్తామన్నా అతీగతీలేదని, పే రివిజన్ ఊసే లేదని, మెడికల్ బిల్లులు ఇంకా పూర్తిగా చెల్లించలేదన్నారు. నెలకు 800 కోట్లు విడుదల చేసి పెన్షనరీ బెనిఫిట్స్ చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం కేవలం 180 కోట్లు విడుదల చేసి కొన్ని మెడికల్ బిల్లులు చెల్లించి పదే పదే ప్రచారం చేసుకున్నది గానీ, మిగతా సొమ్ము ఇంత వరకు విడుదల చేయలేదని, ఏప్రిల్ 2024 తర్వాత రిటైరైన పెన్షనర్లకు పెన్షనరీ బెనిఫిట్స్ రాక వారు తమ వారు తమ అప్పులు చెల్లించలేక ఇఎంఐలు కట్టలేక పెళ్ళిళ్లు, చదువులు ఆగిపోయి, కొందరు గుండె ఆగిపోయి చనిపోయినారని, కొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని, మరికొందరు హైకోర్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ, కాంటెంప్ట్ కేసులు వేసినా ఫలితం లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చూస్తూ మౌనం వహిస్తుందన్నారు. ఇది పూర్తిగా ఆక్షేపణీయమని సభ్యులు అభిప్రాయపడినారు. పెన్షనర్ల సంఘాలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేకంగా చర్చించి పరిష్కరించాలని ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రిని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను ప్రత్యక్షంగా కలిసి, లేఖల ద్వారా కోరుతున్నప్పటికీ అధికారులు, మంత్రులలో చలనం లేదని, స్పందించ లేదన్నారు. కనీసం 5నిమిషాల అపాయింట్‌మెంట్‌కు కూడా నోచుకోక విసిగి వేసారిన పెన్షనర్లు ఉద్యమం ఆరంభించక తప్పని పరిస్థితి ప్రభుత్వమే కల్పిస్తోందని, అన్ని అంశాలను కూలంకషంగా చర్చించిన మీదట త్వరలోనే కార్యవర్గ సమావేశంలో నిర్ణయం గైకొని ఉద్యమ కార్యక్రమం ప్రకటించాలని నిర్ణయించినారు, ఈ విధంగా ప్రభుత్వం దృష్టికి పెన్షనర్ల సమస్యలు తీసుకొని వెళ్లి సాధించుకోవాలని తీర్మానించినట్లు చైర్మన్ కె. లక్ష్మయ్య, తులసి సెక్రెటరీ జనరల్ ఒక పత్రిగా ప్రకటనలో తెలిపారు. తులసి సత్యనారాయణ సెక్రెటరీ జనరల్ ఒక పత్రిగా ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు శుభాకర్‌రావు, సూర్య నారాయణ, భరత్‌రెడ్డి పెల్లయ్య వివేక్, జనార్ధన్ భట్, జ్ఞానేశ్వర్, నరసరాజు, ఆర్థిక కార్యదర్శి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

# సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ ను ప్రారంభించిన హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి చైతన్య



జూబ్లీహిల్స్, మెజర్ న్యూస్: కొంపల్లిలో సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ ను హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి చైతన్య లతో కలసి దర్శకుడు మధుర శ్రీధర్ రెడ్డి, సెవెన్ ఓక్స్ పెట్ హాస్పిటల్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా.శ్రీ రెడ్డి, ఎండీ సంధ్య బి.రెడ్డి, కూతురు అక్షత లు ప్రారంభించారు. డా. శ్రీ రెడ్డి మాట్లాడుతూ జుబ్లీహిల్స్ లోని తమ మునుపటి బ్రాంచ్ కు ఎక్కువగా కొంపల్లి సైడ్ నుంచే పెట్స్ ను చికిత్స కోసం తీసుకొస్తున్నారు. దూరం లో వాళ్ళకి కూడా అందుబాటులో ఉంచే ఆలోచనతో ఇపుడు కొంపల్లి లో తమ హాస్పిటల్ ఏర్పాటుచేశాం. సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ లో పెంపుడు జంతువులకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తున్నాం. హ్యూమన్ హాస్పిటల్స్ లాగే వివిధ విభాగాలు ఏర్పాటు చేస్తున్నాం. మొట్టమొదటి సారి పెట్స్ కు ఎంఆర్ఐ స్కానింగ్ అందుబాటులోకి తీసుకొచ్చాం. లండన్, యూఎస్, సింగపూర్ నుంచి వైద్యుల ఇంటరాక్షన్ సెషన్స్ పెడుతున్నాం. పెట్స్ ను ఆస్పత్రిలోకి తీసుకొచ్చేప్పుడు వాటిని కంఫర్ట్ గా తీసుకొచ్చేలా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. నగరంలో మరిన్ని బ్రాంచెస్ ఓపెన్ చేసి పెట్స్ కు సమగ్రమైన చికిత్స అందించాలనే లక్ష్యంతోనే మా హాస్పిటల్స్ పనిచేస్తున్నాయి అన్నారు. డా.సంధ్య బి. రెడ్డి మాట్లాడుతూ – హెర్మాయిన్ డంకన్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా స్తోమత లేని వారి పెంపుడు జంతువులకు సరైన వైద్యం అందిస్తున్నాం. గత కొన్నేళ్లుగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాం. హైదరాబాద్ లో ఏ ఛారిటీ ఫౌండేషన్ వారు తమ సంస్థ తరుపున పెట్స్ ను చికిత్సకు తీసుకువచ్చినా మా ఆస్పత్రిలో 50 పర్సెంట్ రాయితీ ఇస్తున్నాం. అన్నారు. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ – మనకు ఏదైనా సమస్య ఉంటే చెప్పుకుంటాం కానీ పెట్స్ వాటి బాధను, అనారోగ్య సమస్యను చెప్పుకోలేవు. మా ఇంట్లో పెట్స్ ను చాలా కేరింగ్ గా చూసుకుంటాం. అవి మన ఇంట్లో కుటుంబ సభ్యులు గా మారిపోయాయి. విదేశాలకు వెళ్లినా, అవి ఎలా ఉన్నాయో ఎప్పుడు కనుక్కుంటాం. నాన్నకు కూడా పెట్స్ చాలా ఇష్టం అని తెలిపారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ నేను పెట్ లవర్ ను. మా ఇంట్లో ఆల్ఫా అనే డాగ్ ఉంది. అది మా ఇంటికి వచ్చాక ఇంట్లో పిల్లాడిలా మారిపోయింది. ఆల్ఫాకు బాగాలేనప్పుడు సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ జుబ్లీహిల్స్ బ్రాంచిలో చూపించాం. తను చాలా ఆరోగ్యంగా ఇంటికి వచ్చాడు. ఇప్పుడు కొంపల్లి, చుట్టుపక్కల ఉన్నవా రంతా జూబ్లీహిల్స్ దాకా వెళ్లకుండా మీ టైమ్ చాలా సేవ్ అయ్యేలా ఇక్కడే బ్రాంచి ఓపెన్ చేశారు. మీరంతా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవా లని కోరుతున్నా అన్నారు. డైరెక్టర్ మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ – నాకు పెట్స్ అంటే భయం ఉండేది. కానీ నాకు దగ్గరైన మిత్రులంతా పెట్ లవర్స్. వాళ్ల స్నేహంతో నాకు కూడా పెట్స్ దగ్గరయ్యాయి, ఆ తర్వాత నేను పెట్ పేరెంట్ అయ్యాను, మన పెట్ కు ఏదైనా అనారోగ్య సమస్య వస్తే ఎంతో బాధపడతాం. మంచి వైద్యం అందించాలని ఎక్కడ మంచి ఆస్పత్రి ఉందో వెతుకుతుంటాం సెవెన్ ఓక్స్ మల్టీ స్పెషాలిటీ పెట్ హాస్పిటల్ గురించి తెలిశాక పెట్ పేరెంట్ గా నా పెట్స్ గురించి ఉన్న భయం తగ్గిపోయింది అని అన్నారు.

# ట్రంక్ లైన్ పనుల్లో వేగం పెంచండి

## ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని సాగర్ రింగ్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మిస్తున్న ట్రంక్ లైన్ పనులను శుక్రవారం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏటా వర్షాకాలంలో వనస్థలిపురం, హస్తినాపురం డివిజన్ల పరిధిలోని కాలనీలు ముంపునకు గురయ్యేవని, ప్రస్తుత ట్రంక్‌లైన్ నిర్మాణం వల్ల ఎన్నో ఏండ్ల సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు. గతంలో ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం దాదాపు 2 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అట్టి నిధులు సరిపోకపోవడంతో మళ్లీ అదనపు నిధుల కోసం జిహెచ్ఎంసి కమీషనర్, పలుపురు అధికారులచే పలు సార్లు చర్చలు జరిపి మళ్లీ మరికొన్ని నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి ట్రంక్ లైన్ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయితే పైన ఉన్న వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, రాజిరెడ్డి కాలనీ, హస్తినాపురం ఈస్ట్ కాలనీ, న్యూ వెంకటరమణ కాలనీ, అనురాధకాలనీ, ఓంకార్ నగర్ కాలనీలతో పాటు పలు చుట్టుపక్కల కాలనీల వాసులకు వరదనీటి సమస్యల నుంచి పూర్తి స్థాయిలో విముక్తి లభిస్తుందని తెలిపారు. నియోజకవర్గం పరిధిలో పలు ప్రధాన సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కారం చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యంచారి, రవి ముదిరాజ్, రఘువీర్‌రెడ్డి, మధు సాగరతదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయమని, అందుకు అనుగుణంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ, పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ వాసుల విన్నపం మేరకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు. కైసర్ నగర్ అభివృద్ధిలో భాగంగా మజీద్-ఇ-రెహ్మానియా నుండి గణేష్ కట్ట రోడ్డు చివరి వరకు 54 లక్షలతో సిసి రోడ్డు మంజూరు చేపించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ సిసి రోడ్లు మంజూరైన బస్తిలో బస్తివాసులతో కలిసి పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమామే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని అన్నారు. కైసర్ నగర్ అభివృద్ధికి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళిన వెంటనే స్పందిచి, నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తరుపున మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కైసర్ నగర్ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ తౌసిఫ్ అహ్మద్, మహమ్మద్ దావూద్, అబ్దుల్ జమీల్, మహమ్మద్ జబ్బార్, మహమ్మద్ సలీం, మహమ్మద్ మహమూద్, మహమ్మద్ ఖుద్దుస్, రాములు, నర్సాగౌడ్, భవాని అక్క, మహమ్మద్ అలీమ్, మహబూబ్, హబీబ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకులపై దాడి గర్హనీయం దాడికి కారకులైన వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి : కేటీఆర్ డిమాండ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అల్వాల్ లో బోనాల చెక్ ల పంపిణీ కార్యక్రమానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై దాడి గర్హనీయమని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటీఆర్ అన్నారు. దాడికి కారకులైన వారిపై చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీ ను కలుస్తాం. తమ పార్టీ నాయ కులపై దాడి చేసిన వారిపై డీజీపీ కి ఫిర్యాదు చేస్తామని కెటీఆర్ స్పష్టం చేశారు. అక్కడక్కడ పిచ్చి కుక్కలు ఉంటాయని విన్నాం కానీ మల్కాజిగిరిలో ప్రత్యక్షంగా చూస్తున్నాం. కార్యకర్తలపై దాడులకు పాల్ప డటమే కాకుండా తిరిగి గుండా గాళ్ళల్లా సవాలు విసురుతున్న పిచ్చి కుక్కలను చూస్తున్నాము. ముఖ్యంగా చిల్లర రాజకీ యాలు చేస్తూ మల్కాజిగిరి చౌరస్తాలో గుండాగాళ్లలా వచ్చి సవాలు విసురుతున్న కాంగ్రెస్ నాయకులను ప్రోత్సహిస్తూ, వారికి పోలీస్ అధికారులు బానిసల్లా పని చేస్తు న్నారని విమర్శించారు.గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన ఓ వ్యక్తి సిద్దిపేట లోని హరీష్ రావు కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేస్తే పోలీసులు పట్టించు కున్న పాపాన పోలేదన్నారు. రీ ట్వీట్ చేసిన వారిపై కూడా పోలీసులు, కేసులు నమోదు చేస్తున్నారని కెటీఆర్ తెలిపారు. బాధితుల పక్షాన ఉండాల్సిన పోలీసులు, బాధించిన వారికి మద్దతునిస్తూ పని చేస్తున్నారని ఇది మంచి పద్దతి కాదన్నారు. ఇన్ని దారుణాలు జరుగుతున్నా రాష్ట్రంలో ఎక్కడా కూడా కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఒక్కఎఫ్



ఐఆర్ కూడా నమోదు చేస్తలేరని విమర్శించారు. గుడిలో బోనాల చెక్ లు పంపిణీ కార్యక్రమా నికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకుల మీద కాంగ్రెస్ గుండాలు దాడి చేశారు. కాంగ్రెస్ పార్టీ కట్టు బానిసల్లా పనిచేస్తున్న పోలీస్ యంత్రాంగానికి సవాలు విసురుతున్నాం.ఆ పోలీసులను గమనిస్తున్నాం మేం మళ్ళీ అధికారంలోకి వచ్చాకా ఎవ్వరిని వదిలి పెట్టేదు లేదు.గుర్తించుకోండి అని ఘాటుగా హెచ్చరించారు.

# దాడిలో గాయపడిన బాధితుడు మేకల రాముయాదవ్‌కు కేటీఆర్ పరామర్శ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆషాఢ మాసం బోనాల జాతర చెక్కుల పంపిణీ సందర్భంగా
గత కొద్దిరోజుల క్రితం అల్వాల్ లో జరిగిన దాడిలో గాయపడిన మల్కాజిగిరి నియోజక వర్గానికి చెందిన బాధితులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు (కేటీఆర్) పరామర్శించారు. శు క్రవారం సాయంత్రం మల్కాజిగిరి సర్కిల్ గౌతంనగర్ డివిజన్ కు కేటీఆర్ చేరుకున్నారు. కాంగ్రెస్ నాయకులు దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు , గౌతంనగర్ డివిజన్ కార్పోరేటర్ సునీతయాదవ్ భర్త సీనియర్ నేత మేకల రాము యాదవ్ కార్యాలయంలో కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా తమపై కాంగ్రెస్ నాయకులు పథకం ప్రకారం చేశారనిబాధితుడు మేకల రాముయాదవ్ తెలిపారు. గత కొద్ది సంవత్సరాలుగా బోనాల చెక్ ల పంపిణీ కార్యక్రమం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణినగర్ లోని వినాయక దేవాలయం వద్ద నిర్వహించే వారని, కానీ ముందస్తు ప్లాన్ ప్రకారమే బోనాల చెక్కులు పంపిణీ కార్యక్రమాన్ని అల్వాల్ కు మార్చా రని, తమపై దాడి చేశారని చెప్పారు.తనపై మాత్రమే కాకుండా అడ్డుకోబోయిన కార్పొరేటర్లు, మాజీ కార్పోరేటర్లపైన, సహ చర నాయకుల పైన భౌతికంగా దాడి చేశారని బాధితుడు మేకల రాముయాదవ్ కేటీఆర్ కు వివరించారు. మహిళ కార్పొరేటర్ల అని కూడా చూడకుండా దురుసుగా ప్రవర్తించారని, దుర్భాష లాడారని, దౌర్జన్యం చేశారని బాధిత మహిళలు వాపోయారు. కేటీఆర్ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. బాధితులకు తామంతా అండగా ఉంటామ ని వారికి ధైర్యం చెప్పారు. మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం, ఇక్కడి ప్రజల కోసం పోరాడుతున్న ప్రతి నాయకు డికి , కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. మీరు రాసి పెట్టుకోండి..ఏ ఏ పోలీసు అధికారి రౌడీలకు వత్తాసు పలికి, బీఆర్ఎ స్ నాయకులను ఇబ్బంది పెట్టారో రాసి పెట్టుకోండి.. తెలంగాణ లో మళ్ళీ వచ్చేది కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభు త్వమే. మన ప్రభుత్వం వచ్చాకా శంకరగిరి మాన్యం పట్టిద్దాం..ధైర్యంగా ఉండాలని కేటీఆర్ బాధితుల భుజం తట్టారు. కాంగ్రెస్ నాయకుల రౌడీయిజాన్ని అడుగ డుగునా అడ్డుకుంటున్న మల్కాజిగిరి బీఆర్ఎస్ నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ వెంట బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖరరెడ్డి, శంభీపూర్ రాజు, రాగిడి లక్ష్మారెడ్డి, నందికంటి శ్రీధర్, కార్పొరేటర్లు, నాయకులు ఉన్నారు.

# గుడికి లోపల భూమిని కూడా వదలని హౌసింగ్ బోర్డ్ అధికారులు

### గుడిని, గుడిలోని లింగాన్నీ మింగేసే రకం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఇప్పుడున్న ప్రభుత్వం గుడిని, గుడిలోని లింగాన్నీ మింగేసే రకం అని భక్తులు, బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. శుక్రవారం హౌసింగ్ బోర్డ్ అధికారులు బాలాజీ నగర్ డివిజన్, కె.పి.హెచ్.బి కాలనీ మూడవ రోడ్డులో ఉన్నటువంటి వరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని అమ్మకానికి పెట్టాలని చూస్తున్నారు. ఆలయ ప్రాంగణం లోపల ఉన్నటువంటి ఖాళీ స్థలానికి ప్రహరి గోడ కట్టాలని హౌసింగ్ బోర్డ్ అధికారులు రావడంతో, స్థానికంగా ఉన్నటువంటి భక్తులు, బిఆర్ఎస్ నాయకులు అడ్డుకొన్నారు. దేవాలయానికి సంబంధించిన స్థలంలో ఏ విధంగా ప్రహరీ నిర్వహిస్తారని వాగ్వాదానికి దిగి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలయ భూమిని ప్రహరీ నిర్మించి అమ్మకానికి పెట్టాలని చూస్తే ఊరుకోమని మహిళా భక్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





దుండిగల్ మేజర్ న్యూస్ : నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా పలు ప్రాంతాలలో జరగబోయే బోనాల పండగ ఉత్సవాలలో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్సీకి అందజేశారు.

## రాచకొండ జోన్‌లలో సిపి ఆధ్వర్యంలో నాకా బంది



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : సీపీ రాచకొండ సుధీర్ బాబు ఆదేశానుసారం, రాచకొండలోని జోన్‌లలో గల 42 ప్రాంతాల్లో శుక్రవారం నాకాబంధి నిర్వహించబడింది. ఈ నాకబంధి కార్యక్రమం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సమర్థవంతంగా చేపట్టబడింది. వర్షం ప్రభావం లేని ప్రాంతాలను ఎంచుకొని నాకా బందీ నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా నిషేధిత వస్తువులు, అక్రమ మారణాయుధాలు, ఇల్లీగల్ వెహికల్స్ తరలింపును అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. ప్రజల సహకారంతో ఈ నాకబంధి శాంతియుతంగా కొనసాగింది. భద్రతకు సంబంధించి అవసరమైతే రాబోయే రోజులలో ఇలాంటి తనిఖీలు మరింత కట్టుదిట్టంగా కొనసాగిస్తామని రాచకొండ పోలీస్ అధికారులు తెలిపారు.

## అమ్మవారి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి : డాక్టర్ రవి శేఖర్‌రెడ్డి



అల్లాపూర్, మేజర్‌న్యూస్ : అమ్మవారి చల్లని దీవెనలు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రం సుభిక్షంగా, కరువు కాటకాలు లేకుండా, నీటి ఎద్దడి లేకుండా సుఖ శాంతులతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పివి రవిశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. బోనాలు పండుగను పురస్కరించుకుని అమ్మవారిని ప్రతి రోజు వివిధ అలంకరణలో భాగంగా గాజుల అలంకరణలో ఉన్న అమ్మవారిని రవిశేఖర్‌రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజు, భరత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు ఆకుల భూలక్ష్మి దేవి, మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదర్బార్ మైసమ్మ దేవాలయంలో మిత్ర కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్, రాష్ట్ర మంత్రులు,ఎమ్మెల్యే





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: కార్వాన్ చౌరస్తాలోని శ్రీ దర్బార్ మైసమ్మ దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని మాజీ కార్పొరేటర్,కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్ర ఏస్సీ,ఎస్టీ సెల్ మాజీ చైర్మన్ మిత్ర కృష్ణ ఆధ్వర్యంలో స్థానికంగానున్న ఐదు అమ్మవారికి దేవాలయాల్లో ప్రత్యేకంగా బోనాల సమర్పణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. శుక్రవారం ఉదయం భారీ ఊరేగింపుతో సామూహిక బోనాల ఉత్సవాలు డప్పు వాయిద్యాలు,పోత రాజుల వీరంగంతో జియాగూడ కమేళాలోని ఎస్.బి.ఎ. గార్డెన్‌నుంచి ప్రారంభంఅయి,ఈ ఊరేగింపు కార్వాన్ చౌరస్తాకు చేరింది. అక్కడ శ్రీ దర్బార్ మైసమ్మ, శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయాలతోపాటు భాంజావాడిలోని శ్రీ తుల్జాభవాని దేవాలయంలో, ఇతరు మరో రెండు అమ్మవారి దేవాలయాల్లోకూడ మిత్ర కృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేకంగా బోనాల సమర్పణ కార్యక్రమం జరిగింది. ఈ బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్,రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వె ంకటస్వామి,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అల్లూరి లక్ష్మణ్‌కుమార్,చేవెళ్ళ ఏమ్మెల్యే కాలే యాదయ్యలు పాల్గొని కార్వాన్ చౌరస్తాలోని శ్రీ దర్బార్ మైసమ్మ దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ ప్రత్యేకంగా ముఖ్య అతిథులను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ యువ నేత మిత్ర అభిషేక్‌కుమార్‌తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు,వివిధ బస్తీ,కుల,యువజన సంఘాల ప్రతినిధులు,వివిధ పార్టీల నేతలు,మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## నేరాలను అరికట్టడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

- సీసీ కెమెరాల ఏర్పాటుకు 50వేల రూపాయలు శెట్టి ఎల్లయ్య విరాళం
- మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలి
- తలకొండపల్లి ఎస్సై ఏ శ్రీకాంత్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 18) : నేరాలను అరికట్టడంలో సీసీ కెమరాల పాత్ర ఎంతో ఉంటుందని, మండలంలో ప్రతి గ్రామంలో స్వచ్ఛందంగా విరాళాలు సమకూర్చుకొని సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని తలకొండపల్లి ఎస్సై ఏశ్రీకాంత్ అన్నారు. మండల పరిదిలోని గట్టిప్పల పల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటు కోందరు దాతలు ముందుకు వచ్చి సీసీ కెమరాల ఏర్పాటుకు విరాళాలు అందజేశారు. గట్టిప్పలపల్లి గ్రామం ఎల్లప్పుడు నిఘా వ్యవస్థలో ఉండేందుకు తన వంతు సహాయంగా గ్రామానికి చెందిన శెట్టి ఎల్లయ్య 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు. గ్రామ అభివృద్ధి కోరకై తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా సూరిశెట్టి సురేష్ తండ్రి సూరిశెట్టి సింహాయ్య 11వేల రూపాయలు, వీరబ్రహ్మం శ్రీనివాసు తండ్రి ప్రభాకర్ 10వేల రూపాయలు సీసీ కెమెరాలు ఏర్పాటుకు విరాళంగా అందజేశారు. సీసీ కెమరాల ఏర్పాటుకు దాతలు అందజేసిన 71వేల రూపాయల విరాళాలలను మొకురాల అశోక్ గౌడ్, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్‌కు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ నేర రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని నేరాలను అరికట్టడంలోను, నేరస్థులను త్వరగా పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో జిన్నుకుంట్ల చంద్రశేఖర్, దుబ్బ విజయ్, నవీన్, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

# లారీతో తొక్కిస్తానని..!

## బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై పోలీసులకు ఫిర్యాదు




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 18): నేను ఇరవై ఏళ్ళుగా ఇదే పని చేస్తున్నా.. నువ్వు నా లారీనే పట్టిస్తావా..? అదే లారీతో నిన్ను తొక్కిస్తానని బెదిరించిన వ్యక్తితో పాటు మరికొందరిపై కేసు నమోదు చేయాలని బాధితుడు కొందుర్గు పోలీసులకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేశాడు. బాధితుడి కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామ సమీపంలో ఈ నెల 12న చెట్లను నరికి లారీలో నింపి ఉంచారనే సమాచారంతో బాధితుడైన ఓ పత్రికకు చెందిన పాత్రికేయుడు బైరమోని మహేష్ సంఘటనా స్థలానికి చేరుకున్నాడు. అప్పటికే లారీ ఏపి29టిబి 1890 నెంబరు గల లారీలో చెట్లను నరికి లోడ్ చేస్తున్న దృశ్యం కంటపడింది. వెంటనే తన కెమెరాలో ఆ దృశ్యాన్ని బందించిన బాధితుడు సదరు లారీ డ్రైవర్‌ను చెట్లను నరకడానికి ఏవైనా అనుమతులు ఉన్నాయా అని ప్రశ్నించగా అతను లేవని సమాదానం ఇచ్చాడు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా బాధితుడు మహేశ్ ఆటవీశాఖ అధికారికి ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అయితే ఆమన్ గల్ డివిజన్‌కు చెందిన ఆటవీశాఖ అధికారి తాను సంఘటనా స్థలం వద్దకు రావడానికి కొంత సమయం పడుతుందని అంతవరకు పాత్రికేయుడైన మహేశ్‌ను అక్కడే ఉండమని తెలపగా అతను అధికారుల రాకకోసం వేచి చూస్తున్నాడు. ఆ సమయంలో సదరు లారీ యజమానితో పాటు అతని సోదరుడు ఫోన్ చేసి లారీని వదలక పోతే అంతుచూస్తామని బెదిరించారని, 20 ఏళ్లుగా ఇదే వ్యాపారం చేస్తున్నాం.. నువ్వు మా లారీనే పట్టిస్తావా..? అదే లారీతో నిన్ను తొక్కిస్తానని బెదిరించారని, వారి నుండి తనకు ప్రాణహాని ఉందని బాధితుడు కొందుర్గు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేశాడు. అయితే బాధితుడి ఫిర్యాదును పోలీసులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా పోలీసులు కేసు నమోదు చేయకపోవడం వెనక ఆంతర్యమేమిటని బాధితుడు ప్రశ్నిస్తున్నాడు. ఈ విషయమై మేజర్‌న్యూస్ ప్రతినిధి కొందుర్గు ఎస్ఐని వివరణ కోరే ప్రయత్నం చేయగా ఫోన్‌లో అందుబాటులోనికి రాలేదు. అసలు అక్కడ చెట్లు నరకడానికి అనుమతులు ఉన్నాయా..? లారీలో వాటిని తరలించడానికి ఎవరు అనుమతి ఇచ్చారు. సమాచారం అందుకున్న అధికారులు సదరు లారీ విషయంలో తీసుకున్న చర్యలు ఏంటి అనే పలు విషయాలు ప్రశ్నార్దకంగా మిగిలిపోయాయి.

# గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తగా బలార్డ్‌ను ప్రారంభించిన నగర ట్రాఫిక్ అదనపు డి.సి.పి. డి. రాములు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: గాంధీనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధి కవాడిగూడలోని సి.జి.ఓ. టరవ్స్‌వద్ద ట్రాఫిక్ ఇంజినీరింగ్ సెల్ ప్రత్యేకంగా సందర్శించి, అక్కడ కొత్తగా ఏర్పాటు చేసి, బలార్డ్స్‌ను నగర ట్రాఫిక్-2 అదనపు డి.సి.పి.డి. రాములు, సెంట్రల్ జోన్ ట్రాఫిక్ ఏ.సి.పి. ఎస్. మోహన్‌కుమార్,గాంధీనగర్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.వెంకట లక్ష్మిలు సందర్శించి, అక్కడ ట్రాఫిక్ మూవ్‌మెంట్‌ను పూర్తిగా పరిశీలించారు.

## ప్రాంతాల్లో నాకాబంధి నిర్వహించిన రాచకొండ పోలీస్ అధికారులు





ఎల్బీనగర్,మేజర్ న్యూస్ ప్రతినిధి: రాచకొండలోని జోన్‌లలో గల 42 ప్రాంతాల్లో నాకాబంధి నిర్వహించబడింది. శుక్రవారం రోజు రాచకొండ సీపీ సుధీర్ బాబు ఆదేశానుసారం, ఈ నాకబంధి కార్యక్రమం సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా,ఉన్నతాధికారుల పర్యవేక్షణ లో సమర్థవంతంగా చేపట్టినట్లు రాచకొండ పోలీస్ విభాగం వెల్లడించింది. వర్షం ప్రభావం లేని ప్రాంతాలను ఎంచుకొని నాకా బందీ నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిషేధిత వస్తువులు, అక్రమ మారణాయుధాలు, ఇల్లీగల్ వెహికల్స్ తరలింపును అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు నిర్వహించబడ్డాయి. ప్రజల సహకారంతో ఈ నాకబంధి శాంతియుతంగా కొనసాగింది. భద్రతకు సంబంధించి అవసరమైతే రాబోయే రోజులలో ఇలాంటి తనిఖీలు మరింత కట్టుదిట్టంగా కొనసాగిస్తామని రాచకొండ పోలీస్ అధికారులు తెలిపారు.

# పంజాగుట్టలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. పోలీసుల వెల్లడిన ప్రకారం, 2025 జూన్ 3న మధ్యాహ్నం 12 గంటల సమయంలో సుమారు 40 సంవత్సరాల వయసున్న ఒక గుర్తు తెలియని వ్యక్తి ఎల్లారెడ్డి కూడలిలోని నల్ల పోచమ్మ గుడి సమీపంలో స్పృహతప్పి పడి ఉన్నాడు.సమాచారం అందుకున్న పంజాగుట్ట పోలీస్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని, అపస్మార స్థితిలో ఉన్న వ్యక్తిని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స పొందేలా చేశారు. చికిత్స అందిస్తున్నప్పటికీ, వ్యక్తి ఆరోగ్యం విషమించి జూలై 17, 2025 న రాత్రి 10 గంటల సమయంలో మరణించాడు.పిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదుపంజాగుట్ట పోలీస్ స్టేషన్ పోలీసులు మృతుని గురించి ఎటువంటి సమాచారం ఉన్నా, వెంటనే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం సాంస్కృతిక కళాబృందం

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 18): రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి తెలంగాణ సాంస్కృతిక సారథి కళా బృందం ప్రచారం నిర్వహిస్తుంది.రంగారెడ్డి జిల్లా కలెక్టర్,డీ.పీ.ఆర్.వోల ఆదేశాల మేరకు శుక్రవారం కందుకూరు మండల కేంద్రంలోని సామనర్సింహారెడ్డి పంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి మహిళలకు అనేక సంక్షేమ పథకాలను రూపొందించి, ఇందిర మహిళా శక్తి కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టారు. డీఆర్‌డీఏ పీ.డి, ఏపీడి, డీపీఎం, ఎంపీయం, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పర్యవేక్షణలో సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించారు. సారథి కళాకారులు కార్యక్రమంలో అన్నెమల్లె అనిల్ కుమార్, జె.యాదయ్య, విద్యానంద చారీ, శ్రీనివాస్ రాజు, మంద మోహన్, అంజిబాబు, నిఖిలేశ్వర్, షేక్ బాలాజీ, ప్రాన్సిస్,స్పర్జన్, రాజు, శివరాల కృష్ణ, మల్లంపల్లి రాజు, వసంత లక్ష్మి, అమూల్య, మౌనిక, నాగలక్ష్మి,స్వర్ణ, సంధ్య, కరుణ, సునీత,సత్యవాణి, జ్యోత్స్న, దీక్షిత, కళాకారులు పాల్గొన్నారు.